

లబ్దిదారులందరికీ దళిత బంధు ఇవ్వాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కరాములు

నవతెలంగాణ-సంగారెడ్డి: లబ్దిదారులందరికీ దళిత బంధు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం)సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం కేవలక్రిషన్ భవన్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ దళిత బంధు పథకం కింద ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పథకం కింద లబ్దిదారులుగా ఎంపిక కానివాళ్లు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రతి దళిత కుటుంబానికి పథకాన్ని అందిస్తామని ప్రభుత్వం నమ్మకం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని రాజకీయ దృష్టితో కాకుండా లబ్దిదారులందరికీ ఇవ్వాలన్నారు. దళిత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి రూ.10 లక్షల సహాయం అందిస్తున్న పథకంలో రాజకీయ జోక్యాలకు తావులేకుండా అమలు చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మల్లేశం, కే.రాజయ్య, అతిమేల మానిక్, బి.రాంచందర్, ఎం.నరసింహారెడ్డి, జి సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సింలు, రేవంత్ కుమార్, ఆర్. శ్రీనివాస్,బి యాదవరెడ్డి, విద్యాసాగర్, యాదగిరి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
నవతెలంగాణ 1
ఆదివారం 6 ఆగస్టు 2023

తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి



నవతెలంగాణ -దుబ్బాక

పిల్లలకు రోగనిరోధక శక్తి తల్లిపాలతోనే లభ్యమవుతుందని, అప్పుడే పుట్టిన పిల్లలకు వెంటనే తల్లిపాలు పట్టించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు.తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14వ వార్డులో గల అంగన్వాడి సెంటర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ తో కలిసి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్లు వెంకట ప్రసాద్, రాము, దుబ్బాక బ్లాక్ కోఆర్డినేటర్ శాంసన్, నాగరాజు పద్మ లావణ్య ఎంపిపి ఎస్ హెచ్.ఎం మాలతి పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత



నవతెలంగాణ రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్లో శనివారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను కార్పొరేటర్ పుష్ప అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ఆడపడుచుల కోసం కళ్యాణలక్ష్మీ వంటి మహోత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. పేద బడుగు బలహీనవర్గాల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువస్తున్నదని అన్నారు. ప్రజలు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, టిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్ నాయకులు నర్సింగ్, కుమార్, దాస్, రాకేష్, ఆర్ ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



నవతెలంగాణ - ఝరాసంగం

ఝరాసంగం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు శనివారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు సుభాష్ రావు, ఏఈఓ జ్ఞానం, డ్రిప్ అధికారి సంగమేశ్వర్, రైతుబంధు కోఆర్డినేటర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏమి ఒరగబెట్టారని కేసీఆర్‌కు పాలాభిషేకం



నవ తెలంగాణ- గజ్వేల్

బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. శనివారం గజ్వేల్ ఆయన మాట్లాడుతూ 2014 లోనే ఈ రైతు రుణమాఫీ హామీ ఇచ్చి అని 9 సంవత్సరాలకు గుర్తుకు వచ్చినందుకు పాలాభిషేకం చేస్తున్నారా అన్నారు. రైతులను నిండా ముంచినందుకు చేస్తున్నారా అని ప్రశ్నించారు. 2018 ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి రైతులు ఓట్లు వేయలేదా అన్నారు. తొమ్మిది సంవత్సరాలకు వడ్డీ పెరిగిపోయిందని, అది ప్రభుత్వమే భరించాలని అన్నారు. కేవలం లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతులు పుస్తెలమ్ముకొని బ్యాంకులో వడ్డీ మాఫీ కింద తాకట్టు పెడుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇది కేసీఆర్ పాపమేమని ఆయన పేర్కొన్నారు.

సఫాయి కార్మికుల వంటావార్పు



నవతెలంగాణ జగదేవపూర్

మండల కేంద్రంలో గల ఎంపిడిఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 30 రోజుకు చేరుకుంది. అందులో భాగంగా శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె సందర్భంగా వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. వట్టిపల్లి కనకవ్వ, లోకుల నర్సింలు కార్యక్రమానికి సహకారాన్ని అందించారు.

రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేటలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చిత్రపటానికి పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. బిజెపి ఒంటెత్తు పోకడకు కోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. ప్రతిపక్షాలపై విషపూరితమైన మాటలు మాట్లాడుతూ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. కార్యక్రమంలో అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, చింతల మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, పంగరాజు, దేవుని రాజు, అక్బర్, చంద్రయ్య, ఎల్లయ్య, బందరపు రాజయ్య, రమణాచారి, నక్క బాలయ్య, పోలు రాజయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, చీకట్ల కొమురయ్య, కనుకయ్య, చంద్రారెడ్డి, పరమేశ్వరి శాంతయ్య, పరశు రాములు పాల్గొన్నారు.

కంటనీరు పెడుతున్న కౌలు రైతులు

- కౌలు రైతుపై కనికరం లేని సర్కార్
- స్వామినాథం సిఫార్సు అమలు చేయాలి
- రైతులకు కల్పించే సౌకర్యాలు కౌలు రైతులకు వర్తించేలా చూడాలి



నవ తెలంగాణ- గజ్వేల్

సిద్దిపేట జిల్లాలో కౌలు రైతుల పరిస్థితులు కంటనీరు తెప్పిస్తున్నాయి. ప్రభుత్వం గుర్తింపు పొందాలని అనేక రకాలుగా తపన పడుతున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి సదుపాయాలు కల్పించలేక పోతోంది. జిల్లాలో తడి పొలానికి కౌలు రైతులు రూ.పదివేల నుంచి రూ.20 వేల వరకు చెల్లిస్తున్నారు. పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు రూ.పదివేల నుంచి రూ.15 వేల వరకు కౌలు చెల్లిస్తున్నారు. జిల్లాలో 30 వేలమంది కౌలు రైతులు ఉన్నారు. ఎక్కువమంది వరి సాగు చేస్తున్నారు. ఈ నెల 3 నుంచి ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కౌలు రైతులపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని కౌలు రైతులు, రైతు సంఘాలు కోరుతున్నాయి. సర్కారు అందించే ఎలాంటి పథకాలు వర్తించకున్నా సబ్సిడీలు రాకున్నా ఉచిత పథకాలు అందకున్నా పంటలు దెబ్బతింటే పరిహారం రాకున్నా వ్యవసాయ కొనసాగిస్తున్నారు. భూమి కలిగిన రైతులు మాత్రమే ప్రభుత్వ అన్నదాతలుగా పరిగణించడంతో కౌలు రైతు నష్టపోతున్నారు. కనీసం కౌలు రైతుల వివరాలు కూడా అధికారుల వద్ద అధికారికంగా లేకపోవడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనం. జిల్లాలో ఉన్న రైతుల్లో సగం వరకు కౌలు రైతులే ఉన్నారు. వీరికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదు. సిద్దిపేట జిల్లాలో 499 గ్రామపంచాయతీ ఉండగా, మరో 50 వరకు మధిర గ్రామాలున్నాయి. 26 మండలాలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో 50 మందికిపైగా కౌలు చేసుకుంటూ రైతులు బతుకు సాగదీస్తున్నారు. ఈ లెక్కన సిద్దిపేట జిల్లాలో 30 వేల మందికిపైగా కౌలు రైతులు ఉన్నారు. రైతు బంధు, రైతుబీమా పథకాలను వీరికి వర్తించడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో పట్టాదారు పేరు పంటలను విక్రయించుకునే పరిస్థితి ఉంది. కౌలు రైతులు పంట సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్ద తీసుకునే అప్పును మాఫీ చేసే విధంగా పాలసీ తీసుకురావాలని కౌలు రైతులు కోరుతున్నారు. స్వామినాథ్ సిఫార్సులను అమలు చేస్తే మిగతా రైతులకు వచ్చే విధంగానే కౌలు రైతులు లబ్ది పొందే అవకాశం ఉంటుంది. కౌలు రైతులకు ప్రభుత్వం తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. భూ యజమాల నుంచి కౌలునామా పత్రాలు రాసిచ్చి అంగీకారం తెలిపితే గుర్తింపు కార్డు ఇవ్వొచ్చు. ప్రభుత్వం ఆ దశగా ఆలోచించకపోవడం రైతుల్లో అసంతృప్తి నెలకొంది. ఎక్కడా కౌలునామా పత్రాలు లేవు. కనీసం బ్యాంకు నుండి రుణాలు పొందలేకపోతున్నారు. వడ్డీ వ్యాపారులు వద్ద ఎక్కువగా వడ్డీకి రుణాలు తెచ్చుకొని వ్యవసాయం చేస్తూ తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో కౌలు రైతుల గురించి ప్రభుత్వం మాట్లాడకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

స్వామినాథం సిఫార్సులను అమలు చేయాలి



స్వామినాథం సిఫార్సులను అమలు చేయాలి. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కౌలు రైతులకు అనుకూలంగా చట్టం తీసుకురావాలి. సిద్దిపేట జిల్లాలో 30 వేలకుపైగా కౌలు రైతులు ఉన్నారు. ఇతర రైతులకు మాదిరిగానే అన్ని పంటలను సాగు చేస్తున్నారు. మిగతా రైతులకు ఇస్తున్న మాదిరిగానే రైతు బీమా, రైతు బంధువు, తదితర పథకాలను వారికి కూడా వర్తించేలా చట్టం తీసుకురావాలి.

- ఎల్లయ్య, సీపీఐ(ఎం) నాయకులు

బీజేపీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- 9, 10వ తేదీల్లో మహాపడావ్
- 14న నైట్ విజిల్‌ను జయప్రదం చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్



నవతెలంగాణ - మెదక్

బీజేపీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9, 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు మహాపడావ్, 14న రాత్రి జన జాగరణ పేరుతో జరిగే కార్యక్రమాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఏ.మల్లేశం అధ్యక్షత రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాకులను కొట్టి గద్దలకు వేసిన మాదిరిగా, కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్లకు అప్పగిస్తున్నట్లు ఉందన్నారు. కార్మికుల కనీస వేతనాన్ని రోజుకు రూ.178గా నిర్ణయించడం చూస్తేనే నరేంద్ర మోడీ పాలన ఎవరికి ఉపయోగకరంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇప్పటి వరకు కార్మికుల జీవితాలకు భరోసాగా ఉన్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా మార్చారని దుయ్యబట్టారు. ఈ లేబర్ కోడ్లు అమలులోకి రాకముందే దేశంలో పారిశ్రామిక వేత్తలు 8 గంటల పని విధానాన్ని 12 గంటల పనికి బలవంతంగా మార్చి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఈ ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చినట్లు అయిందన్నారు. ఇప్పటివరకు పర్మినెంట్‌గా ఉన్న కార్మికులను కాంట్రాక్టు వ్యవస్థలోకి బలవంతంగా మారుస్తున్నారని విమర్శించారు. గతంలో కార్మిక చట్టాలను అమలు చేయని యజమానులపై కార్మిక శాఖ కేసులు నమోదు చేసిందన్నారు. ప్రస్తుతం కార్మిక చట్టాలను మార్చడం ద్వారా కార్మిక శాఖ అధికారాలు కత్తిరించి, అడిగే వారిని అణచడం కోసం పోలీసు అధికారులు పెంచారన్నారు. దేశ సంపదకు కార్మికుల జీవితాలకు అండగా ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలు, బ్యాంకులు, పోస్టల్, టెలికాం లాంటి సంస్థలను ప్రైవేట్ కంపెనీలకు కారుచౌకగా అమ్మివేశారని ఆరోపించారు. ఈ దేశంలో ప్రస్తుతం బ్రిటీష్ కాలం నాటి పరిస్థితులు మళ్ళీ వస్తున్నాయని, తెల్ల దొరల పాలన పోయి నల్లోడి దోపిడీ వచ్చిందని మండిపడ్డారు. మోడీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై వస్తున్న నిరసనలు, ప్రజా ఉద్యమాలు అణచడం కోసం మత కల్లోలాలు సృష్టిస్తున్నారన్నారు. ఆనాడు బ్రిటిష్‌ను పారదోలడం కోసం ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని గుర్తుచేశారు. అదే స్ఫూర్తిగా ఆగస్టు 9, 10వ తేదీల్లో మహాపడావ్, 14న రాత్రి జనజాగరణ పేరుతో జరిగే కార్యక్రమాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలిపునిచ్చారు. నాగేంద్రరెడ్డి, వెంకట్రాం రెడ్డి, బాలయ్య, రామస్వామి, సతీష్, బాను తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ఇచ్చిన అమీలను నెరవేర్చాలి

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్‌గౌడ్

నవతెలంగాణ - పటాన్ చెరు



కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన అమీలను వెంటనే నెరవేర్చాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మున్నూరు కాపు భవన్‌లో కల్లు గీత కార్మిక సంఘం పటాన్ చెరు మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల యాదిలో సామాజిక చైతన్య సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత వృత్తి రక్షణ కోసం, సామాజిక చైతన్యం కోసం పోరాడిన మహనీయులను గుర్తుచేస్తూ అగష్టు 2 బొల్లగాని పుల్లయ్య 35 వ వర్ధంతి నుండి 18న సర్వాయి పాపన్న 373 వ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్ర అమరుల యాదిలో పేరుతో జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు జరిపి అమరవీరులత్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామన్నారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి-ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాదిమందికి సామాజికచైతన్యం కల్పిస్తామన్నారు. అమరుల యాదిలో పేరుతో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్మ భిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, దేశిని చిన్న మల్లయ్య పెరుమాండ్ల జగన్నాదం, బొల్లగాని పుల్లయ్య, వర్దెల్లి బుచ్చి రాములు, బైరు మల్లయ్య, వీరగోని చేన్న గౌడ్ తదితర సంఘ నాయకులను స్మరించుకుంటూ ఈ యాత్రలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, యస్. రమేష్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు. శ్రీనివాస్ గౌడ్. కృష్ణ గౌడ్. మల్లికార్జున్ గౌడ్ పటాన్ చెరు నాయకులు ధనరాజ్ గౌడ్. సత్యనారాయణ గౌడ్, బిచ్చగౌడ్. మల్లేశం గౌడ్, శ్రీశైలం గౌడ్. శ్రీనివాస్ గౌడ్. కుమార్ గౌడ్, సత్యనారాయణ గౌడ్. రాజు గౌడ్, అంతం గౌడ్. నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీలో సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ కొండపాక

కొండపాక మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత నూతన కమిటీ నియమించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం, సంజీవ్ కుమార్ మాట్లాడుతూ కొండపాక మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యల వలయంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఉందన్నారు కళాశాలలో బైపా ఉన్నందున కళాశాలకు విద్యార్థులు రావడం లేదు అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న విద్యార్థులు మండల కేంద్రం రావాలంటే కనీసం బస్ సౌకర్యం లేదని అదేవిధంగా కళాశాల పూర్తిగా చెట్లమయంతో కాలేజీ ఉందని అన్నారు కళాశాలలో అటెండర్ కూడా లేరు అన్నారు కొండపాక లో కాలేజీ ఇన్ని సమస్యలతో ఉందని అన్నారు ఇప్పటికైనా అధికారులు కళాశాలలో ఉన్న సమస్యను పూర్తిస్థాయిగా తీర్చాలని డిమాండ్ చేశారు లేనిచో సమస్యల పైన ఉద్యమాల మొదలవుతాయి హెచ్చరించారు అనంతరం కళాశాల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది కళాశాల అధ్యక్షునిగా కార్యదర్శిగా అనుక్కుని ఉపాధ్యక్షులుగా అరవింద్ అనిల్ స్వామి సహకార దర్శిగా ఎన్నుకోవడం జరిగింది కవితను జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

22న చలో నారాయణఖేడ్ జయప్రదం చేయండి



నవ తెలంగాణ-సంగారెడ్డి

బహుజన సమాజ్ పార్టీ శక్తి ప్రదర్శనను ఈనెల 22న నారాయణఖేడ్‌లో జయప్రదం చేయాలని వాల్ పోస్టర్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చేతుల మీదుగా జిల్లా కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో మొట్ట మొదటి సరిగా శక్తి ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్ స్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరవుతారని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులు మేధావులు, శ్రేయోభిలాషులు, పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నటరాజ్, జిల్లా కోఆర్డినేటర్ లు ప్రేమ్ కుమార్, పి. మోహన్, సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు వినోద్ కుమార్, ఇంచార్జి లు దావీదు, పసిక్ కృష్ణ, పటాన్చెరు అధ్యక్షులు శ్రీశైలం, జహీరాబాద్ అధ్యక్షులు అలెజందర్, మున్వర్ పటేల్, నర్సాపూర్ నాయకులు మనయ్య, నర్సింలు, జనార్దన్, శాంతయ్య, నారాయణఖేడ్ అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ బ్యాంకులో రాయపోల్ మండల రైతులకు అన్యాయం



నవ తెలంగాణ రాయపోల్

ఉమ్మడి మండల దౌల్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు రాయపోల్ రైతులకు రుణాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేస్తూ చిన్న చూపు చూస్తున్నారని, రాయపోల్ మండలం నుంచి పీఏసీఎస్ వైస్ చైర్మన్ పదవిలో ఉండి రైతులకు న్యాయం చేయలేకపోతున్నానని పాల రవీందర్ గౌడ్ అన్నారు. మిగతా బ్యాంకులో పోల్చుకుంటే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తక్కువ వడ్డీతో వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రుణాలు ఇవ్వడంలో దౌల్తాబాద్ మండలం రైతులకు ఒక విధంగా రాయపోలు మండల రైతులకు ఒక విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాయపోల్ మండల రైతులకు న్యాయం చేయకపోతే వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమన్నారు.

నేరడిగుంటలో 7న వేలం పాట

నవ తెలంగాణ జోగిపేట

2023-24 సంవత్సరానికిగాను అందోల్ మండల పరిధిలోని నేరేడుగుంట గ్రామ పంచాయతీలో తైబజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చందులత వీరుమల్లప్ప శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీ ఆవరణలో తై బజార్, మేకల, పశువుల సంతాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. వేలంపాటల్లో పాల్గొన్న దాల్చిన వారు 1000 రూపాయలు గ్రామపంచాయతీలో చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వేలంపాటలో విజయం సాధించిన వారు 50 శాతం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆసక్తి గలవారు ఇందులో పాల్గొనాలని ఆమె కోరారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

నవ తెలంగాణ నారాయణఖేడ్ రూరల్

మెట్టు ఉపాధ్యాయుల ఆరు రోజుల శిక్షణలో భాగంగా శనివారం బాలికల ఉన్నత పాఠశాల నారాయణ ఖేడ్ శిక్షణ కేంద్రాన్ని తెలంగాణ పాఠ్య పుస్తక రాష్ట్ర నిపుణులు, కోఆర్డినేటర్ శ్రీ సువర్ణ వినాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధనకు తొలిమెట్టు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈసారి ప్రవేశ పెట్టిన వర్క్ షీట్‌లను విస్తృతంగా వాడాలన్నారు. ఈ శిక్షణను ఉపయోగించుకొని విద్యార్థుల సర్వతో ముఖాభి వృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యూనిసెఫ్ స్టేట్ లీడ్ బక్షి విజయ్ రావ్ గార్లు,స్టేట్ రిసోర్స్ పెర్సన్స్ రవిప్రకాష్, వినయ్ కుమార్, రాజ్ కుమార్,మండల విద్యాధికారి విశ్వనాథ్, మండల నోడల్ ఆఫీసర్ పుండ్లిక్, రిసోర్స్ పర్సన్ లు మడుపతి నరేష్, దత్తురామ్, మచ్చందర్, జగదీశ్ పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం బండపల్లి లోని అంగన్వాడీ ఐదో సెంటర్ లో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మలపల్లి లీల, ఏఎన్ఎం,ఆశావర్కర్, అంగన్వాడీ టీచర్ రమ్య, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. చలో అసెంబ్లీ కార్యక్రమంలో 3 వేల మందిని అరెస్ట్ చేసినందుకు నిరసనగా శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బేక్కంటి సంపత్, సెకండ్ ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ మనూరు మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ నారాయణఖేడ్

మనూర్ మండల కేవీపీఎస్ ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కేవీపీఎస్ మండల అధ్యక్షులుగా యం.సంగయ్యచ, మండల ప్రధాన కార్యదర్శిగా అతిమేల అరుణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపైన నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

శ్రీవైకుంఠపురంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠ పురంలో శనివారం టీఎస్‌హెచ్‌డిసి చైర్మన్ చింతా ప్రభాకర్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్‌తో మాట్లాడి రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సి.డి.సి చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి , జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, రాంరెడ్డి, చర్యల ప్రభాకర్, నర్సింలు, శ్రావణ్ రెడ్డి,ఎర్రోళ్ల చిన్న,విఠల్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

నవ తెలంగాణ జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల కస్తూర్బా బాలికల పాఠశాల కళాశాల విద్యార్థులకు జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కుమలా తారక బృందం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉంటూ ఎప్పటికప్పుడు ఆరోగ్య సూత్రాలను పాటించాలని ఆమె విద్యార్థులకు సూచించారు.వర్షాకాలం సీజన్ ఉన్నందున రకరకాల క్రిములు కీటకాల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం సహజంగా ఉంటుందన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆరోగ్యాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం చేతులు కడుక్కోవడం, ఇతరత్రా ఆరోగ్య సూత్రాలపై కేజీబీవీ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందాలకు ఓ చక్కని అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక్, హెల్త్ ఎడ్యుకేటర్ సంగమేష్ కస్తూర్బా పాఠశాల, కళాశాల బృందం పాల్గొన్నారు.

ఎంపీకి కృతజ్ఞతలు



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ రైల్వే స్టేషన్ అభివృద్ధికి అమృత్ భారత్ పథకంలో భాగంగా రూ.24 కోట్లు మంజూరు కావడంపై జహీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాదులోని ఎంపీ కార్యాలయంలో కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ నాయకులు నామా రవికిరణ్, మొగుడంపల్లి జడ్పిటిసి సభ్యులు విజయమోహన్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, మన్నాపూర్ గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, యువ నాయకులు సాయి ప్రణీత్ రెడ్డి, జహీరాబాద్ మండల యువత అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



నవతెలంగాణ జోగిపేట

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని జోగిపేట అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి అన్నారు. శనివారం జోగిపేటలోని 5,16, అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తక్షణమే తల్లిపాలు తాగించాలన్నారు. దీంతో పుట్టిన బిడ్డ రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని, ఇందులో విటమిన్ ఏ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



నవ తెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం గంజి మైదాన్ సోమవారం మార్కెట్ లో సీసీరోడ్డు ప్లాట్ ఫామ్ నిర్మాణం పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంగుల విజయలక్ష్మి మాట్లాడుతూ కూరగాయల వ్యాపారులు బురదలో కూరగాయలు అమ్ముతూ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీసీరోడ్డు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుజాత, డి.ఈ. ఇంతియాజ్,వీధి వ్యాపారుల సంగం గౌరవ అధ్యక్షుడు బంగారు కృష్ణ, అధ్యక్షుడు దుర్గయ్య, ఘోస్, నర్సిములు గౌడ్, పాషా, యూసుఫ్, అనిత, భాగ్యమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన నరోత్తం



నవతెలంగాణ జహీరాబాద్

నాగన్న కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై.నరోత్తం అన్నారు. శనివారం ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన మర్పల్లి నాగన్న(30) గురువారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితుడి భార్య లక్ష్మిని ధైర్యంగా ఉండమని, తమ పార్టీ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. రూ.10వేల సహాయాన్ని అందించారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుభాష్ రావు,మాజీ సర్పంచ్ శంకర్, జి.నర్సింలు,శ్రీకాంత్, కేశన్న, సంగమేశ్వర్, జనార్ధన్, యాదగిరి, పాండు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించాలి

నవ తెలంగాణ - దౌల్తాబాద్

గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల కోరికలు గొంతెమ్మ కోరికలు కావని గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దుతున్న వీరికి 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు అమలు చేయాలని కోరుతున్నారని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శివలింగం అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో శనివారం నాటికి పారిశుధ్య కార్మికుల 31వ రోజు సమ్మెకు చేరిందన్నారు. గ్రామ పంచాయతీ మండల అధ్యక్షుడు బోటుక రాములు, పారిశుధ్య కార్మికులు లక్ష్మి, భాగ్య నాగరాజు, ఎల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ఎన్నికైన సత్యనారాయణను సన్మానించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఎ బొల్లారం



మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణకు సీఎం కేసీఆర్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రతిపాదించడంపై బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. శనివారం పటాన్చెరువు పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కుర్ర సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ'గా ప్రతిపాదించడంపై సీ.ఎం కేసీఆర్ కి చంద్రారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, మహేష్ యాదవ్, బి.ఆర్.టి.యు కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి

నవతెలంగాణ-ఐడీఎ బొల్లారం



విరివిగా మొక్కలు నాటాలని గడ్డపోతారం సర్పంచ్ ప్రకాశం చారి అన్నారు. శనివారం బృహత్ పల్లె ప్రకృతిలో భాగంగా గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని అల్లినగరం లో బృహత్ పల్లె ప్రకృతి సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి తో కలిసి జిల్లా అడిషనల్ పిడి జయదేవ్, మండల ఎంపిడిఓ రాములు, ఏపీవో సంతోష్, గ్రామ పంచాయతీ ఈవో నరేష్ బాబు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమతా పెంటేష్, వార్డు సభ్యులు పూజారి విరేష్ గౌడ్, రాములు, నాగరాజు, ప్రదీప్ రాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-ఐడీఎ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా స్లాబు వేయుటకు మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి విరాళం అందజేశారు. శనివారం మాజీ ఎంపీపీ కొలను రవీందర్ రెడ్డి తో కలిసి నిర్మాణంలో ఉన్న ఆలయాన్ని సందర్శించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భరత్ చారీ, విఠల్ చారీ, సంతోష్, నాగరాజు, లడ్డూ, తదితరులున్నారు.

డిడిగి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిడిగి గ్రామంలో శనివారం గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు.

వీధి లైట్లు ఏర్పాటు చేయండి



నవతెలంగాణ-ఐడీఎ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ, స్మశాన వాటిక వెళ్లే దారిలో వీదిలైట్లు ఏర్పాటుచేయాలని రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ అన్నారు. శనివారంకౌన్సిలర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వీధి లైట్లు లేక పోవటంతో రాత్రి పూట విధులకు వెళ్లే కార్మికులు, పాదచారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

నరోత్తం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఉప సర్పంచ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి రోజురోజుకు వలసలు పెరిగిపోతున్నాయి. శనివారం మొగుడంపల్లి మండలం గుడ్‌పల్లి గ్రామ ఉప సర్పంచ్ సిద్ధు రెడ్డి, న్యాల్‌కల్ మండలం ఇబ్రహీంపూర్ గ్రామ ఉప సర్పంచ్ నాగమ్మ తనయుడు దిగంబర్ తమ అనుచరులతో బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అజిమొద్దీన్, మోహన్, గణేష్, ఎన్.శంకర్ రెడ్డి,జి.కేశవులు ఉన్నారు,ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-పుల్కల్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నెల రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని పంచాయతీ కార్మికులు వాపోయారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివశంకర్ కార్మికులు పద్మారావు కృపావరం శోభ శ్రీనివాస్ పెంటయ్య శివకుమార్ యాదయ్య విజయ్ కుమార్ ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-ఐడీఎ బొల్లారం

పేదల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపాలిటీ తాత్కాలిక కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కౌన్సిలర్ చంద్రారెడ్డి, కమిషనర్ సంగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ..కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ పథకాల ద్వారా ఆయా వార్డులోని అర్హులైన లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల నిధులను సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వి.హన్మంత్ రెడ్డి, శ్రీధర్(ఆర్.ఓ), జయమ్మ, గోపాలమ్మ, రాధా, చంద్రయ్య, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యావేత్తలుగా ఎదగండి

- మంచి ఆలోచనలతోనే విద్యార్థులకు భవిష్యత్
- విద్యార్థులకు సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ
- ఘనంగా ఐఐటి చుక్క రామయ్య ఇష్టా విద్యాసంస్థల దశబ్ది వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-పటాన్ చెరు

సమాజానికి ఉపయోగపడే విద్యావేత్తలుగా ఎదగాలని సీబీఐ మాజీ జెయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ విద్యార్థులకు ఉద్బోధించారు. పటేల్ గూడలోని ఐఐటీ చుక్క రామయ్య ఇష్టా విద్యాసంస్థల దశబ్ది వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీరంగూడలో ఇష్టా నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కా రామయ్య కాస్త ఐఐటీ రామయ్యగా మారిపోయారన్నారు. కొన్ని దేశాలలో డిఫెన్స్ గురించి ప్రతి స్టూడెంట్ కూడా వారు డిగ్రీ చేసిన తర్వాత ఒక రెండు సంవత్సరాలు ఆర్మీ ట్రైనింగ్ తీసుకోవడం కంపల్సరీ చేశారన్నారు. ఇజ్రాయిల్, మలేషియా దేశాలలో కచ్చితంగా ఈ ఆర్మీ ట్రైనింగ్ అన్నది చాలా ఇంపార్టెంట్ అన్నారు. ఎందుకంటే మనిషి చదివి మార్కులు తెచ్చుకోవడం గొప్ప విషయం కాదని, మనం ఏదైతే చదువుకున్నామో ఆ విషయం సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి కొత్తగా (ఇన్నోవేట్) గా ఆలోచించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ రోజులలో చాలామంది వ్యక్తులు మన యొక్క బ్రెయిన్ ను మంచి ఆలోచనల కొరకు కేవలం 4% మాత్రమే కేటాయిస్తున్నారని, మిగతాదంతా జరిగిపోయిన, జరగాల్సిన అనవసరమైన విషయాల పైన బ్రెయిన్ వాడుతున్నారని వాపోయారు. వీలైనంతవరకు విద్యార్థులు కథల పుస్తకాలను చదవాలని, దీనివల్ల బ్రెయిన్ చాలా చురుకుగా పనిచేస్తుందని సూచించారు. ప్రతి ఒక్కరూ విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. విద్యార్థులకు చదువు, క్రీడలతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని చూపుతున్న ఇష్టా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ యాజమాన్యానికి, సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈసందర్భంగా ఇష్టా విద్యాసంస్థలు చైర్మన్ కోటా కార్తీక్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అన్ని విధాలుగా ముందంజలో నడిపించేందుకు ప్రత్యేక కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇష్ట విద్యాసంస్థల డైరెక్టర్ వినోద్ కుమార్, ఇష్టా విద్య సంస్థల ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, కృష్ణవేణి విద్యాసంస్థల చైర్మన్ పద్మావతి, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ నాగరాజు, సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ విల్సన్, ఎడ్యుకేషన్ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, సిబిఎన్ శాస్త్రి ఇష్ట విద్యాసంస్థల అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-గుమ్మడిదల



అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలో పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అర్హులైన దళితులు 163 మందితోపాటు మిగతా 1285 మంది కుటుంబాలకు కూడా దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి వివిధ గ్రామాల మహిళలతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీఓ దయాకర్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం ఎంపీపీ డి రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింగా రావు, ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బాలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, జయశంకర్ గౌడ్, వడ్డే కృష్ణ తులసీదాస్, ఇప్ప రాంరెడ్డి, గ్రామ రైతు సంగం అధ్యక్షుడు పి మోహన్ రెడ్డి, పెంటారెడ్డి, శంకర్ యాదవ్, ఆంజనేయులు, వినోద్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆపన్న హస్తం

నవతెలంగాణ-హత్నూర



మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తల్లిదండ్రులు మృతి చెంది అనాథలుగా మారిన చిన్నారులను టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఏ కె ఫౌండేషన్ చైర్మన్ గాలి అనిల్ కుమార్ శనివారం పరామర్శించి ఆర్థిక సహకారం అందజేశారు. మండల పరిధిలోని కోడిపాక సాదుల్లా నగర్ సికింద్లపూర్ సిరిపురం తెల్ల రాళ్ల తండా కాసాల కొన్యాల గ్రామాలలో తల్లి తండ్రి మృతి చెందగా అనాథలుగా మారిన 13 కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి పదిహేను వేల రూపాయల చొప్పున అందజేశారు. వారికి ఉన్నత చదువుల నిమిత్తం అవసర మయ్యే ఖర్చులను కూడా తామే భరిస్తామని తెలిపారు. అనాధ కుటుంబాలను ప్రభుత్వం కూడా ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్త మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రే కృష్ణ మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ కో కన్వీనర్ సుజాత సత్యం గమ్యం అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి కొట్టంల వెంకటేశం కటికే దేవేందర్ సామా గౌడ్ సందీప్ శ్రీకాంత్ ఆంజనేయులు జగన్ యాదవ్ తలారి ప్రసాద్ పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య అనివార్యం

నవతెలంగాణ-జహీరాబాద్



నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరమని ఎంటీఐ జయప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని మూసా నగర్ కాలనీలో గల శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ ఐదవ బ్యాచ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. శ్రామిక విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు డాక్టర్ శివ బాబు బి రామచందర్ డాక్టర్ విజయలక్ష్మీ అధ్యాపకులు ఐ ప్రతాప్ కుమార్లు చేస్తున్నటువంటి కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. దీనికి తోడు మహిళలకు చిన్నారులకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని కూడా నిర్వహించడం వివిధ వార్డులోని నిరుపేదల చిన్నారులకు ఉచితంగా విద్య బోధించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. చాలామంది ధనవంతులు ఉన్నారు కానీ సేవా దృక్పథం లేకపోవడంతో వారు ఏ విధమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉండిపోతున్నారని అన్నారు ఈ విధమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో నిరుపేదలకు అవసరం ఉన్నవారికి ఎంతగానో ఉపయోగపడిన వారు అవుతారని అన్నారు శిక్షణ పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులు వివిధ కళాశాలలో ప్రవేశ పరీక్షలు రాసి సీట్లు పొందడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ విధమైనటువంటి కార్యక్రమాలకు తన సహాయ సత్కారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షేక్ వలి, రామచంద్రరావు, ప్రముఖ వ్యాపారవేత్త వెంకటేశం, సంఘ సేవకులు పూలమ్మ ,నరసింహులు, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో బీఆర్ఎస్ మోసం

నవతెలంగాణ-రామచంద్రాపురం



అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని కాలయాపన చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. బీజేపీ పార్టీ పిలుపుమేరకు శనివారం పఠాన్ చెరు నియోజకవర్గంలోని భారతి నగర్ డివిజన్ లో గోదావరి అంజిరెడ్డి గడపగడప తిరుగుతూ గతంలో డబల్ బెడ్ రూమ్స్ అప్లై చేసుకున్న వాళ్లకి అలాట్మెంట్ చేశారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్రూమ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇళ్లు కేటాయించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆమె ఆరోపించారు. కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం మాత్రమే బీఆర్ ఎస్ హామీలు ఇచ్చిందని విమర్శించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించే వరకు పేదల తరపున బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు నందా రెడ్డ, లక్ష్మణ్ గౌడ్, నాగేశ్వరరావు, తెల్లాపూర్ బిజెపి నాయకులు సురేందర్, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత, రామచంద్రాపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, బసమ్మ, లక్ష్మణ్, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, మల్లేష్, అంతయ్య, శ్రీను, సత్యనారాయణ, ప్రసాద్, రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

18 వరకు వైన్ షాపుల కోసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జహీరాబాద్: మద్యం దుకాణాలను లాటరీ విధానం ద్వారా కేటాయించడానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. జహీరాబాద్‌లో 2 ఎస్సి, 1 గౌడ్, ఝరాసంగం 1 ఎస్సీ, కోహీర్ 1 ఎస్సీ, 12 జనరల్‌కు కేటాయించడం జరిగిందన్నారు. 2 మొగుడంపల్లి, 2 రాయికోడ్, 6 జహీరాబాద్, 1 ఝరాసంగం, 1 కావేలికి కేటాయించారు. ఈ నెల 18న సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. 21న ఉదయం 11 గంటలకు సంగారెడ్డిలోని జేఆర్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో డ్రా ద్వారా కేటాయింపు ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. దరఖాస్తుతో పాటు ఎక్సైజ్ సూపరింటెంట్ సంగారెడ్డి పేరున తీసిన రూ.2 లక్షల డిడి, 3 ఫోటోలు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ లను సమర్పించాలన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ

నవతెలంగాణ - గుమ్మడిదల



గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో 4 యూనిట్లు ఒక్కొక్కరికి 20 గొర్రెలు ఒక పొట్టేలు యూనిట్ మొత్తం 21 గొర్రెలను నలుగురు లబ్ధిదారులకు పశువైద్యాధికారిని డాక్టర్ అరుణ, జడ్పిటిసి కుమార్ గౌడ్ పాల్గొని పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, సర్పంచ్ బేకు నీలమ్మ, వార్డు సభ్యులు, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, కుమ్మరి వెంకటేష్, భార్గవ్ చారి, విశాల్ గౌడ్, వెంకటేష్, కాంతారావు, మహేష్, ఎర్రోళ్ల శంకర్, లసంగల్ల యాదగిరి, బాల్ రెడ్డి, రామిరెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణ, పెంటయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

చట్టాలపై అవగాహన అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పుల్కల్



విద్యార్థులు చట్టాలపై అవగాహన అలవర్చుకోవాలని జోగిపేట సబ్ కోర్ట్ మెజిస్ట్రేట్ ధనలక్ష్మి అన్నారు. శనివారం పుల్కల్ ఉమ్మడి మండలం శివంపేట గ్రామంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి ధనలక్ష్మి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలన్నారు. చక్కటి క్రమశిక్షణను అలవర్చుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఏమైనా అన్యాయాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు న్యాయవాది శివ ప్రసాద్ పుల్కల్ ఎస్సై విజయ్ కుమార్ కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

పదోతరగతి మెమో మిస్సింగ్

పేరు:- జంగపెల్లి సాగరిక - వయస్సు = 23

తండ్రి : - జంగపెల్లి సంపత్

గ్రామం :- గౌరవెల్లి

మండలం :- అక్కన్నపేట

రూల్ నెం:- 1633134662, ఉత్తీర్ణత మార్చి, 2016

పాఠశాల :- Z.P.H.S గౌరవెల్లి

31-7-2023 రోజున బైక్ మీద గౌరవెల్లి నుండి అక్కన్నపేట వెళ్తున్న సమయంలో మిస్సయింది.

మానవత్వం చాటుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-ఐడీఎ బొల్లారం



బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో బీహార్ కు చెందిన 59 సంవత్సరాలు సుగ్రామ్ రామ్ ఎస్సీ కాలనీ లో గత 20 సంవత్సరాలుగా జీవిస్తున్నాడు. బీహార్ నుంచి వలస వచ్చిన సుగురాంరాం పాన్ షాప్ పెట్టుకొని జీవిస్తున్నాడు. శుక్రవారం ఆరు గంటల సమయంలో గుండె నొప్పితో మృతి చెందారు. మృత దేహాన్ని తమకు పంపాలని బీహార్‌లో ఉన్న మృతుని భార్య దుర్గవతి దేవి బిజెపి బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డిని వేడుకుంది. ఆనంద్ కృష్ణారెడ్డి ఆమెకు భరోసా ఇచ్చి ఆనంద్ రూ.15 వేలు, మిగతా వసూలు చేసి అంబులెన్స్ మాట్లాడి బీహార్‌కు మృత దేహాన్ని పంపించి మరోసారి మానవత్వం చాటుకున్నారు.

మొక్కలు నాటిన అధికారులు

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని అల్లినగర్ బృహత్ పల్లె ప్రకృతి వనం లో శనివారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారితో కలిసి జిల్లా అడిషనల్ పిడి జయదేవ్, ఎంపిడిఓ రాములు బృందం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం గ్రామపంచాయతీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, ఎడి జయదేవ్, ఉప సర్పంచ్ మమతా వెంకటేష్, ఏపీవో సంతోష్ గ్రామ పంచాయతీ ఇఓ నరేష్ బాబు,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పూజారి విరేష్ గౌడ్, రాములు నాగరాజు, ప్రదీప్ రాజ్, సిబ్బంది, పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఐడీఎ బొల్లారం



బొల్లారం మున్సిపాలిటీ లో అర్హులకు మంజూరైన సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం బొల్లారం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, కమిషనర్ సంగారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ ఓ శ్రీదర్,మేనేజర్ నిర్మల రెడ్డి, కౌన్సిలర్లు వి.వేణు పాల్ రెడ్డి, జి సుజాత మహేందర్ రెడ్డి, వి. బిర్రప్ప యాదవ్,కె.జయమ్మ ,మున్సిపల్ సిబ్బంది ,లబ్దిదారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLEI ADDL JUNIOR CIVIL JUDGE-CUM-FIRST CLASSMOBILE COURT, AT SANGAREDDY

O.S.NO. 720 OF 2023

Smt. Kokapet Divya & 2 Others ...... Plaintiffs

AND

1. Ballari Laxmi
2. All Concerned

.......Defendant No. 1 and 2

NOTICE

To,
All Concern .... Defendant No.2

Whereas the Plaintiffs has filed the above Suit for Declaration of Legal Heirs of **LATE. SRI. KOKAPET JANGESHWAR.** The above case is posted on 17-08-2023 at 10.30 am. If any persons are having any objections pertaining to the above suit, the persons shall appear on the said date and in above said Court either in person or through Advocate if you fail to appear before the above said court in any reasons the case shall be decided as set Ex-parte.

//BY ORDER OF THE COURT//

D. RAJASHEKAR,
Advocates,
Sangareddy,

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY

O.S.NO. 1314 OF 2022

BETWEEN:
Smt. Munnuru Chandrakala, ...Plaintiff

AND

Sri. Madhusudhan Reddy & others ....Defendants

NOTICE

To
D3 ToRamachanderGirijaS/o Prasad, Aged Major, Occ Business R/o H.No.2-88/1, Pati (V) Patancheru (M), Sangareddy (D)

Whereas the Plaintiff filed above Suit for Perpetual Injunction, againstthe Defendants over the suit schedule property. The above case is posted on 22-08-2023at 10-30 am for your appearance is required. On the said date and in above said Court you have to appear either in person or through Advocate if you fail to appear before above said court in any reasons the suit shall be decided on merits.

//BY ORDER OF THE COURT//

M.GOVARDHAN,
MD. Adil,
G. Rakesh,
Advocates,Sangareddy.

IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT JUDGE AT SANGAREDDY

AS.No.28 of 2017
Against
OS.No.151 of 2015
(On the file of the Hon'ble Pri Junior Civil Judge, Sangareddy)

Between:
Andhra Pradesh Grameena Vikas Bank, Sadhasivpet Branch, Rep by Its Chief Manager ... Appellant/Plaintiff

And

1. Personal Manager, AVON Organics Ltd, & others ... Respondents

To
1. Personal Manager, AVON Organics Ltd, Sy.No.18, Yavapura Village, Sadasivpet Mandal, Sangareddy Dist, TS. R.No.1

***

The appellant bank has filed the above appeal against the respondents aggrieved by the Decree & Judgment of the Hon'ble Prl Junior Civil Judge at Sangareddy vide OS.No. 151 of 2015 and the above case is coming up for appearance of parties.

Please take notice that the above case is posted for your appearance on 14-08-2023 at 10.30 a.m. either personally or through counsel. If you fails to attend before the Hon'ble Court, the matter will be heard and decided against you by setting you ex-parte.

// BY ORDER OF COURT //

JOSHI NARAYAN RAO
K. RAJASHEKAR REDDY
Advocates
Sangareddy

విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉండాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



విద్యార్థులు చెడు మార్గాల వైపు కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని తూప్రాన్ ఎస్ఐ శివానందం పేర్కొన్నారు . శనివారం మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాలతో తూప్రాన్‌లోని నలంద డిగ్రీ కళాశాల లో కళాబృందం, షీ టీం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే 100 డయల్ ఉపయోగం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు నియమాలను పాటించాలని సూచించారు. బాల్యవివాహల నిర్మూలన అందరి బాధ్యత అని పెళ్లి వయసు వచ్చేవరకు వివాహాలను చేయొద్దని చిన్నతనంలో వివాహం చేస్తే చట్టపరంగా నేరమన్నారు. అనుకున్న లక్ష్యాని చేరుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై శివానందంతోపాటు మహిళా కానిస్టేబుల్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

రైతు వేదికల వద్ద హరితర కార్యక్రమంపై సమావేశం

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం హరిత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ బాధ్యతయుతంగా పనిచేయాలని కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి అన్నారు. ప్రతి వ్యవసాయ క్లస్టర్లు 165 మొక్కలు నాటి సంరక్షించవలసిన బాధ్యత ఆయా క్లస్టర్ ఉందని ఆమె తెలిపారు. రైతులను సందర్శించి ఏవో ఝాన్సీ ఏఈఓ లను ఉద్దేశించి మాట్లాడారు. రైతులను కూడా భాగస్వామ్యం చేసి మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు హరితహారం విజయవంతం చేయడానికి అందరు కలిసికట్టుగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులకు సంబంధించిన వివరాలు సేకరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఝాన్సీ ఏఈఓ లు పాల్గొన్నారు.

బీవీఆర్ఐటీ కళాశాలలో ముగిసిన గో కార్ట్ రేసింగ్ పోటీలు

నవతెలంగాణ-నర్సాపూర్





నర్సాపూర్ పట్టణ సమీపం లోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాలలోని మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఐ పెక్ జాతీయస్థాయి గో కార్ట్ పోటీలు శనివారం ముగిశాయి. చివరి రోజు ఎండ్యూరెన్స్ టెస్టులో భాగంగా వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు గో కార్ట్ రేసింగ్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో శ్రీనిధి కళాశాలకు మొదటి బహుమతి, బివిఆర్ఐటి కళాశాలకు రెండో బహుమతి, జైశ్రీరామ్ కళాశాలకు మూడో బహుమతి దక్కింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విష్ణు విద్యా సంస్థల సెక్రెటరీ ఆదిత్య హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ లో మెకానికల్, ఎలక్ట్రికల్ చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని గుర్తు చేశారు. విద్యార్థులు పట్టుదలతో చదివి కోర్ బ్రాంచ్‌లో ప్రతిభ చాటాలని సూచించారు. డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దుబె , కన్వీనర్ మురళీకృష్ణ ,హెచ్ఓడిలు రాయుడు, ఏ వరుణ్ మేనేజర్ బాపిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



నవతెలంగాణ-పాపన్నపేట : మండల పరిధిలోని మిన్పూర్ 132 కె.వి.విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా ఆదివారం మధ్యాహ్నం 12.00గం.నుంచి సాయంత్రం 04.00గం.వరకు పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈ నర్సింలు తెలిపారు. వినియోగదారులు అంతరాయానికి తమ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

మృతుని కుటుంబానికి ఎంపీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-నార్సింగి



మండలంలోని పెద్ద తాండా నివాసి రాజు (25) ఇటీవల అతని పొలంలో ఉండగా ఫిట్స్ వచ్చి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాషా నాయక్, గ్రామ సర్పంచ్ చత్రియా నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు లు పాల్గొన్నారు.

జీపీఎఫ్ పెండింగ్ నిధులు విడుదల చేయాలి

డిప్యూటీ సీఈఓకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-మెదక్



పెండింగులో ఉన్న జీపిఎఫ్ నిధులను విడుదల చేయాలని టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ జిల్లా కమిటీ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 22 నెలల నుంచి జిల్లా పరిషత్ నుంచి మంజూరై జిల్లాలో రూ.10 కోట్లు, రాష్ట్ర వ్యాప్తంగా రూ 330 కోట్లు పెండింగులో ఉన్నాయన్నారు. దీంతో వివాహాలు, వైద్య ఖర్చుల కోసం డబ్బులు అందకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మరణించిన ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన భూస్టర్ నిధులు 2006 నుంచి పెండింగులో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత 9 ఏళ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులను ఇవ్వకుండా మీనమేషాలు లెక్కుస్తుందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేసి ఆయా జిల్లాల లోని మిస్సింగ్ క్రెడిట్స్ క్లియర్ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు మిస్సింగ్ క్రెడిట్స్ రూ. 1000 కోట్లు ఉపాధ్యాయుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగులో ఉన్న రూ. 2741 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వనర్ యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, గోపాల్ జిల్లా కార్యదర్శి రాజయ్య, నజీరోద్దిన్, సాయిబాబా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరాలాల్, రాజేంద్ర ప్రసాద్, సత్యానారాయణ, సంగీత వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

ఆటో లారీ ఢీ, ఒకరు మృతి, మరొకరికి గాయాలు

నవతెలంగాణ-వెల్దుర్తి



ఆటోను లారీ ఢీకొన్న దుర్ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాల పాలై హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయపల్లి మూలమలుపు వద్ద చోటు చేసుకుంది. చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదులో కూరగాయలు అమ్ముకొని ఇంటికి తిరుగు ప్రయాణంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో చెట్ల తిమ్మపల్లికి చెందిన చిన్నోళ్ల ప్రభాకర్ (40) అక్కడికక్కడే మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి డానియల్ (20) తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు డాలియలను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించినట్లు మృతుడు ప్రభాకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు మృతుడు ప్రభాకర్ భార్య శ్యామల శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతునికి తల్లి సత్యమ్మ నలుగురు కూతుళ్ల ఉన్నారన్నారు

పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ-మెదక్



జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ 2, గ్రేడ్ 4 వారికీ గ్రేడ్ 3గా పదోన్నతులు కల్పించాలని, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ తదుపరి పొరుగు సేవల పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మార్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ రహితం, ప్రకృతి సంపద వనాలను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షిస్తూ పల్లెను ప్రగతి బాటలో నడిపిస్తూ క్షేత్రస్థాయిలో శాఖ రహితంగా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వారి సేవలను గుర్తించి అర్హులైన పంచాయతీ కార్యదర్శులను వివిధ గ్రేడ్లలో పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల అన్ని రకాల సమస్యలను కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ప్రచార కార్యదర్శి నర్సింలు, రామాయంపేట యూనిట్ అధ్యక్షులు ప్రభాకర్, తూప్రాన్ యూనిట్ అధ్యక్షులు శంకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా బాధ్యులు నరేష్, విజయ్ పాల్, రూప, సాయి, నరేందర్, చంద్రహాస్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్న మట్టి దందా

- రాత్రి వేళల్లో మట్టి దందాను కొనసాగిస్తున్న అక్రమ వ్యాపారులు
- చూసీ చూడనట్టు వదిలేస్తున్న పోలీసు, రెవెన్యూ అధికారులు





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

పరిశ్రమల ఏర్పాటు పేరుతో అక్రమార్కులు రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున మట్టి దందాను కొనసాగిస్తున్నారు. మండలంలో పరిశ్రమల ఏర్పాటు జరుగుతుండడంతో కొందరికి అది వరంగా మారి కాసులను కురిపిస్తుంది. గత కొన్ని రోజుల క్రితం అక్రమ మట్టి వ్యాపారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో గ్రామస్తులనే కాక వీఆర్ఏల పైన కూడా దాడులకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. అక్రమ దందా కొనసాగిస్తున్నట్టు గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ ముప్పిరెడ్డిపల్లి గ్రామాల శివారులో టిఎస్ఐఐసి ద్వారా భూములను పరిశ్రమల కేటాయించారు. దాంతో పరిశ్రమల ఏర్పాటుకు మట్టి అవసరం కావడంతో యజమానులు అక్రమంగా మట్టిని తరలించే వ్యాపారులను ఆశ్రయించి రాత్రి వేళల్లో మట్టిని పరిశ్రమలకు తరలిస్తున్నారు. యజమానులు అక్రమ మట్టి వ్యాపారులను ప్రోత్సహిస్తుండడంతో పెద్ద ఎత్తున మట్టిని తరలించేందుకు పదుల సంఖ్యలో వ్యాపారులు మొదలయ్యారు. దాంతో ఒక మట్టి మాఫియాగా తయారయింది. మట్టి వ్యాపారాన్ని అడ్డుకునే అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో అక్రమ మట్టి వ్యాపారులు పేట్రేగిపోతున్నారు. రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తుండడంతో అడ్డుకోవడానికి వెళ్లిన గ్రామస్తులను వీఆర్ఏలపై మద్యం మత్తులో ఉన్న వ్యాపారులు దాడులకు పాల్పడుతున్నారు. ఏకంగా కొండాపూర్ శివారులోని టీఎస్ఐఐసి కి కేటాయించిన భూముల్లో నుంచి ఐల అధికారుల కన్ను కప్పి మట్టిని తరలిస్తున్నారు. రాత్రి సమయంలో కాపలాగా ఉన్న ఐల అధికారులను కూడా మట్టి వ్యాపారులు బెదిరింపులకు గురి చేయడంతో పాటు దాడులకు పాల్పడుతున్నారు. ఈ విషయమై అధికారులు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు కూడా చేసినట్టు తెలిపారు. అయినప్పటికీ పోలీసులు సైతం మట్టి వ్యాపారులను పిలిపించి ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిస్తూ కేసులను నమోదు చేయకుండా అక్రమ వ్యాపారులకు మద్దతు తెలుపుతున్నట్టు ఐల అధికారులు ఆరోపిస్తున్నారు. పోలీసులకు తెలిపితే మట్టి వ్యాపారం మా పరిధిలోకి రాదని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలంటూ చెప్పి చేతులు దులిపేసుకుంటున్నట్టు ఐలా అధికారులు తెలిపారు. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇస్తే తమ వద్ద వీఆర్ఏలు లేరని తాము రాత్రి వేళ ఎలా రావాలంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఇటు పోలీసులు అటు రెవెన్యూ అధికారులు చేతులెత్తేయడంతో మండలంలో మట్టి వ్యాపారం ఆపేది ఎవరంటూ ఐల అధికారులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా కొండాపూర్ ముప్పిరెడ్డిపల్లి గ్రామాలలో కొనసాగుతున్న అక్రమ మట్టి వ్యాపారంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకొని మట్టి వ్యాపారాన్ని ఆపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అడపాదడపా అధికారులు స్పందించి వాహనాలను సీజ్ చేసినప్పటికీ రాజకీయ నాయకుల ఒత్తిడితో నామమాత్రంగా రూ.2000ల నుంచి రూ.5000లు మాత్రమే జరిమానాలు విధించి వాహనాలను వదిలేస్తుండడంతో అక్రమ మట్టి వ్యాపారులకు పెద్ద సమస్య లేకుండా పోతుంది. ఒకవేళ వాహనాలు దొరికితే అధికారులు వేసేది నామమాత్రపు జరిమానాలే కదా అనే ధోరణిలో అక్రమ మట్టి మాఫియా చెదరేగిపోతుంది. వాల్టా చట్టం ప్రకారం మట్టిని తరలించే వాహనాలు రెండోసారి, మూడోసారి పట్టుబడితే వాటికి జరిమానాలతో పాటు కేసు నమోదు చేసి కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. అధికారులు అలా కాకుండా ఎన్నిసార్లు దొరికినా నామమాత్రపు జరిమానాలు విధిస్తుండడం అక్రమ మట్టి వ్యాపారులకు వరంగా మారింది. దాంతో వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు వాల్టా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి మట్టి వ్యాపారాన్ని అడ్డుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ధరణి ఆపరేటర్‌దే హవా

అస్తవ్యస్తంగా ఆఫీసు నిర్వహణ

నవ తెలంగాణ-టేక్మాల్



తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, రెగ్యులర్ అధికారులు లేకపోవడం, తరచూ అధికారులు మారడంతో కార్యాలయ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీనిని ఆసరాగా చేసుకొని సబ్ రిజిస్టార్ ఆఫీస్‌లో ధరణి ఆపరేటర్ తాను ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. ఆఫీసు పెత్తనం నిర్వహణ మొత్తం తన ఆధీనంలో ఉంచుకొని, రిజిస్ట్రేషను కు వచ్చిన రైతుల వద్ద నుంచి, అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు న్నాయి. మండల పరిధిలోని, బొడ్మెట్పల్లి, ఎల్లంపల్లి, షాబాద్, వేల్పుగొండ, పాల్వంచ, గ్రామాలకు రైతులు రిజిస్ట్రేషన్ నిమిత్తం స్లాట్ బుక్ చేసుకుని, వరుస క్రమంలో నిలుచున్నప్పటికిని, ముందుగానే తన మధ్యవర్తితో ఆపరేటర్ డబ్బుల విషయం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారితో విచారించి డబ్బులు ఇస్తేనే స్లాట్ బుక్ చేసుకున్న రోజు రిజిస్ట్రేషన్ అవుతుందని, లేకుంటే వారం రోజుల సమయం పడుతుందని భయాందోళకు గురి చేస్తున్నారు. మధ్యవర్తి నుంచి డబ్బులు అందాయని సూచనలు వస్తేనే ఆపరేటర్ రిజిస్ట్రేషన్ చేస్తాడు లేదా ఏదో ఒక వంకతో రిజిస్ట్రేషన్ నిలుపుదల చేసి వారం రోజుల వరకు చేస్తారని రైతులు వాపోతున్నారు. ఈ తతంగం పక్క స్లాట్ బుక్ చేసుకున్న పేపర్ల వెనుక భాగాన దరఖాస్తుదారుని వద్ద నుంచి ఎన్ని వసూలు చేయాలో అంకెలతో రాసి ఇవ్వడం గమనార్హం .ఈ విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికిని అధికారులు తరచూ మారడంతో ఆపరేటర్ ఈ వ్యవహారాన్ని తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.

విచారణ చేపట్టి చర్య తీసుకుంటాం తహసీల్దార్ మల్లేశం

ధరణి ఆపరేటర్ బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా, విచారణ చేపట్టి ఆపరేటర్‌పై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మల్లేశం తెలిపారు. కొంతమంది రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు ఆపరేటర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిలదీసిన మాట వాస్తవమేనన్నారు. తాను రెండు రోజుల కిందటే చార్జి తీసుకున్నానని తెలిపారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

అక్రమ అరెస్టులు హేయమైన చర్య
డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తాం
రాష్ట్ర నాయకురాలు సంగీత

నవతెలంగాణ-మెదక్



సెకండ్ ఏఎన్ఎంలను ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా రెగ్యులరైజ్ చేయాలని సెకండ్ ఏఎన్ఎంల యూనియన్ రాష్ట్ర నాయకురాలు, సిఐటియు జిల్లా కన్వీనర్ యాట సంగీత పేర్కొన్నారు. సెకండ్ ఏఎన్ఎంల అక్రమ అరెస్టులకు నిరసనగా శనివారం మెదక్ కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ నందం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే. మల్లేశం మద్దతు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పదిహేను ఏళ్లుగా పిహెచ్సిలలో పనిచేస్తున్న సెకండ్ ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 2018 జూలై 26న నోటిఫికేషన్ విడుదల చేసిందని, 30 మార్కుల వెయిటేజ్ ఇచ్చి 20 మార్కులకు కుదించడం ఏమిటని ప్రశ్నించారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని కోరారు. కరోనా కష్టకాలంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొని సేవలందించిన తమ పై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో ఎంతో మంది ఏఎన్ఎమ్ లు చనిపోయినా ప్రభుత్వం కనీసం పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించినా ఎలాంటి పరిష్కారం జరగలేదన్నారు. దీంతో ఏఐటియుసి పిలుపు మేరకు ఈ నెల 4న చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 3500 మంది సెకండ్ ఏఎన్ఎం లను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఖండించారు. అక్రమ అరెస్టులతో పోరాటాలు ఆపలేరని, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు విధులను బహిష్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, సెకండ్ ఏఎన్ఎం ల జిల్లా నాయకులు తస్వీర్, రమ్య, విజయలక్ష్మి, దుర్గా తదితరులున్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట



కార్పొరేట్ ఆసుపత్రులకు పోయి ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వ ఆస్పత్రులలో మెరుగైన వైద్యం అందిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రభుత్వం అందించిన 108, 102, వాహనాలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక రోగాలకు వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, గతంలో ఆసుపత్రులు ఉన్న మెరుగైన వైద్యం ఉండేది కాదని, ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో, జిల్లాలో, మండలాలలో, పల్లె గ్రామాలలో కూడా పల్లె దావఖానలు ఏర్పాటు చేసి, వైద్య సిబ్బందిని నియమించి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. కార్పొరేట్లకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు పనిచేస్తున్నాయని, డయాలసిస్ ఉన్నవారు కార్పొరెట్ ఆస్పత్రికి వెళితే భారీగా వసూలు చేసే వారని, ఇప్పుడు అటువంటి ఇబ్బంది ఏమి లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే డయాలసిస్ ఉచితంగా చేసుకోవచ్చున్నారు. 108, 102, చేగుంట మండలం అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వాడుకోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపీడీవో ఆనందమేరి, వైద్యాధికారి అనిల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెంగళరావు, పట్టణ అధ్యక్షులు యాదగిరి, డైరెక్టర్ రఘురాములు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

సోయం బాబురావు సోయికి రా....?

నవతెలంగాణ-టేక్మాల్



సోయం బాబురావు మీకు సోయి రాదా? ఆదిలాబాద్ ఎంపీగా గిరిజన తెగల నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ గిరిజనుల అభివృద్ధిని మరిచి గిరిజన ద్రోహిగా మారి గిరిజనులనే ఎస్టీ జాబితాలో నుంచి తీసివేయాలని ఆలోచన జాతి ద్రోహం కాదా అని బీజేపీ జిల్లా మోర్చా అధ్యక్షులు రెడ్యానాయక్ ప్రశ్నించారు. శనివారం టేక్మాల్‌లో సోయం బాబురావు దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. అనంతరం బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక చౌహాన్ మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడాల్సింది పోయి ద్రోహం తలపెట్టడం సమంజసం కాదన్నారు. లంబాడా జాతి ఏకమై బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల గిరిజన మోర్చ అధ్యక్షులు సర్దార్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు సేవాలాల్, మాజీ ఎంపీటీసీ సక్రు, కిషన్, విట్టల్, రాజు, వసంత్, రమేష్, పండిత్‌లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుద్ధ కార్మికుల సమ్మె



గుడిమెట్లపై కూర్చుని భిక్షాటన చేస్తూ నిరసన



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల సాధన కోసం చేపట్టిన సమ్మె 31వ రోజుకు చేరుకుంది. శనివారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని మాణిక్యేశ్వరి దేవాలయ మెట్లపై కూర్చుని బిక్షాటన చేస్తూ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గత 31 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని 17 గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు

నవతెలంగాణ- నిజాంపేట

మండల కేంద్రంలో పారిశుద్ధ కార్మికుల సమ్మె 31 రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బతుకమ్మ ఆడుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ దాదాపు నెల రోజుల నుంచి శాంతియుతంగా సమ్మె చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పట్టించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మేమేమి గొంతమ్మ కోరికలు కోరడం లేదని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచాలన్నారు. కార్మికుల సమ్మె పరిష్కరించేంతవరకు ఈ సమ్మె యధావిధిగా కొనసాగిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు మల్లేశం, బత్తుల రాములు, సురేష్,సునీల్, గరుగుల యేసు,శ్యామల, దేవలక్ష్మి, ఎల్లవ్వ నరసవ్వ,రమేష్, నరేష్, కిషన్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డిపోల ఎదుట ఆర్‌టీసీ కార్మికుల నిరసన

- ఎక్కడికక్కడ నిలిచిపోయిన బస్సులు
- రవాణా వ్యవస్థ స్తంభించడంతో ఇబ్బందులు పడిన ప్రయాణికులు

నవతెలంగాణ - మెదక్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే తెలంగాణ ప్రభుత్వం నిర్ణయానికి గవర్నర్ తమిళ సై మోకాలడ్డు పెట్టడంతో ఆగ్రహించిన ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఆగ్రహించారు. గవర్నర్ తీరుకు నిరసనగా మెదక్ డిపో వద్ద శనివారం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఉద్యోగుల ఆందోళనతో ఎక్కడికక్కడే బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ సందర్భంగా తెలంగాణ మాజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడి రాధాకిషన్ రావు, పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక ఆర్టీసీ విలీన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ ఆమోదించకపోవడం సరికాదన్నారు. కార్మికుల చిరకాల కోరికను తీరుస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. వెంటనే అసెంబ్లీలో ఆర్టీసీ బిల్లుకు ఆమోదం తెలపాలన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎంయు మెదక్ డిపో అధ్యక్షుడు బి.మొగులయ్య, డిపో సహాయ కార్యదర్శి రాజు, నర్సింలు, సుబ్బారావు, సంధ్య, స్వప్న, వాణి, శోభ, రుక్మయ్య, సందీప, శంకర్, గోపాల్, ప్రమీల, నరేందర్, శేఖర్, దేవరాని తో పాటు సుమారు రెండు వందల మంది ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని గవర్నర్ ఆమోదించకపోవడంతో. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద కార్మికులు ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు బస్సులను డిపోకె పరిమితం చేశారు. .ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది మాట్లాడుతూ. దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్లు గవర్నర్ తీరు ఉందని ఏద్దేవా చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను రాజకీయం చేసి పొట్ట కొట్టొద్దని హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులకు అన్యాయం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రస్థాయిలో అందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది శ్యాంసుందర్ గౌడ్ ,శేఖయ్య, వెంకట్ గౌడ్, మహిళా ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మహాపడావ్ ధర్నా జయప్రదం చేయాలి



- కరపత్రం ఆవిష్కరిస్తున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9, 10 తేదీలలో జరిగే మహా పడావో ధర్నా ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి కోరారు. మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తూ జాతీయ సహజ వనరులు, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డివిరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఈదారి మల్లేశం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నరసింహులు, యాదగిరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులకు పూర్తీ స్థాయిలో రుణమాఫీ చేసిన సందర్భంగాఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం అక్బర్ పేట మండలం రుద్రారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ రైతులు కేసీఆర్ , మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రా పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గామ అధ్యక్షుడు సురేష్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ప్రభాకర్ రావు, అత్మకమిటి డైరెక్టర్ పోతారం మురళి, యూత్ మండల ఉపాధ్యక్షులు పడాల రాజు , నేరెల్ల నవీన్, మంగలి పవన్ , ఈదారి లక్ష్మణ్, దొడ్ల శ్రీనివాస్ , పురంశేటి శ్రీనివాస్, మంగలి కనుకయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

తల్లిపాలతో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది









నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

తల్లి పాలతో శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అని వైస్ ఎంపీపీ యాదయ్య అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నల గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌లో తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ శిశువుకు మొదటి ఆరు నెలలు వరకు కేవలం తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని తల్లి తన బిడ్డకు ఇవ్వగలగే మొట్టమొదటి కానుక ఏమంటే గంటలోపే బిడ్డకు పాలు పట్టించడం ద్వారా మెదడు అభివృద్ధికి తల్లి పాలు సహాయపడతాయన్నారు. బిడ్డకు కావలసిన ఆహార పదార్థాలు విటమిన్ ఏ ఐరన్ ఎక్కువగా ఉండే పండ్లు, ముదురు ఆకుపచ్చ కూరగాయలు, మాంసం, చెపలు, గుండ్లు, పెరుగు ,ఎక్కువగా తల్లి తిసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవయ్య, ఏఎన్ఎం కరుణావతి, అంగన్వాడి టీచర్ నవీన, ఆశా వర్కర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరులో అన్ని అంగన్వాడీ కేంద్రాలతో పాటు జేపీ తండా గ్రామాల్లో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్వాడి కేంద్రలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. తల్లి పాల ఆవశ్యకతను అంగన్వాడీ టీచర్లు వివరించారు.గుడ్లు, బాలామృతం పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోల సునీత,మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, సర్పంచ్ బిక్షపతి నాయక్, అంగన్వాడి టీచర్లు,పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్లు, ఆయాలు, గర్భిణీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

తల్లిపాలు బిడ్డకు అమృతంలా పని చేస్తాయని డాక్టర్ సుభాషిణి తెలిపారు. శనివారం మండలం లోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో తల్లిపాల వారో త్సవాలలో భాగంగా చిన్న పిల్లలు, బాలంతలు, గర్భవతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు. బిడ్డ పుట్టిన అనంతరం ముర్రుపాలు బిడ్డకు తల్లి పాలు ఇవ్వాలని సూచించారు. బిడ్డకు ఒక సంవ త్సరం వయసు వచ్చేవరకు తల్లిపాలు తప్పనిసరి ఇవ్వా లన్నారు.బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం శ్రేయస్కరం, వారికి అమృతంలా పని చేస్తాయని చెప్పారు. వాటి వల్ల పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాములు,అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్త పద్మ,గర్భవతులు,బాలం తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

18వ వార్డులో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్ అడ్డగట్ల కావేరి అంజి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుష్పలత, సీనియర్ నాయకులు అడ్డగట్ల శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోతే మల్లికార్జున్, యూత్ అధ్యక్షులు గొలుసుల హనుమంతు, కృష్ణ, డాక్టర్ బొమ్మల శీను, బొంపల్లి కరుణాకర్ , కిరణా షాప్ శీను, వల్లెపు కనకరాజు, గంగమని పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

నవజాత శిశువులకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సిడిపిఓ రమాదేవి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామపంచాయతీ పరిధిలోగల గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. కొంతమంది తల్లులు పిల్లలకు డబ్బా పాలు పట్టిస్తున్నారని అవి ఏమాత్రం శ్రేయస్కరం కాదని కేవలం తల్లిపాలలో మాత్రమే రోగనిరోధక శక్తిని పెంచి సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగించే లక్షణాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తన్నీరు రేణుక శ్రీనివాస్, ఎంపీటీసీ మమత యాదగిరి, సిద్దిపేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, వార్డు సభ్యులు సృజన సంపత్ యాదవ్, అంగన్వాడీ టీచర్స్ విజయ, లతా, సరోజన ,లావణ్య ,హెల్పర్ పూజ పాల్గొన్నారు

నవతెలంగాణ-దౌల్తాబాద్

ముర్రుపాలు శిశువుకు మొదటి టీకాలాగ పనిచేస్తుందని సర్పంచులు అప్ప వారు శ్రీనివాస్ ,కేత లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ , లింగరాజు పల్లి,గాజులపల్లి అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు వేరువేరుగా మాట్లాడుతూ రోగ నిరోధక శక్తి తట్టుకునేందుకు తల్లి ముర్రుపాలు మొదటిగా టీకాతో సమానంగా పని చేస్తాయన్నారు. పుట్టిన బిడ్డ శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా అంగన్వాడి పాఠశాలల ద్వారా అందించే పౌష్టిక రమైన ఆహారాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కేసారం నాగరాజు, వార్డు సభ్యులు మా శెట్టి నరేష్ గుప్తా, దౌల్తాబాద్ తాజా మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పీహెచ్ఓ అధికారి కృష్ణమూర్తి, ఫార్మాసిస్టు ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఆది సులోచన, పోతుగంటి సరోజ , కమ్మరి యశోద, ఉమ్మడి రమాదేవి, గిరిజ, ప్రతిభ ,విస్లావత్ సరోజ, రాధిక ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్స్ కౌకూరి బాలమణి, బాలింతలు, గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని వడ్లూర్ అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నలువాల అనిత హజరై తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. పౌష్టికాహారంతోనే గర్భిణీలు ఆరోగ్యవంతంగా జీవన సాగిస్తూ బిడ్డల రోగనిరోధక శక్తికి దోహదపడుతుందని సర్పంచ్ అనిత సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేసి పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు సరోజన, మనేవ్వ, ఆశా కార్యకర్తలు లక్ష్మి, హరిక, మహిళలు పాల్గొన్నారు.

గవర్నర్‌గారూ మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా కానివ్వరా?



నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామనడం హర్షణీయమని అదే విధంగా ఆర్టీసీ విలీన బిల్లుపై గవర్నర్ సంతకం చేయకపోవడం బాధాకరమని టీఎంయూ దుబ్బాక బస్సు డిపో సెక్రటరీ అజీముద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గవర్నర్ తీరును నిరసిస్తూ శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్సు డిపో ఎదుట తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో 'ఉదయం 6 నుంచి 8 వరకు గేటు ధర్నా'ను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 47,373 మంది ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చే ప్రక్రియను గవర్నర్ అడ్డుకోవడం సరికాదన్నారు."గవర్నర్ గారూ తమ బతుకుల్ని కాలరాస్తారా? మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా కానివ్వరా?" అంటూ నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను గవర్నర్ ఆమోదించాలని డిమాండ్ చేశారు. టీఎంయూ సభ్యులు కే.యస్.రెడ్డి, కే.గోపాల్ రెడ్డి,కే. మహేందర్, కే. సుజాత, ఎం .ఎం.వాణి, ఆస పెద్ద ముత్యం, మహేష్, పలువురు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన సర్పంచ్



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన ఎస్ఐగా డి.శంకర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. శనివారం గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలసి కలసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎర్రవల్లి విడిసి అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీరామ్ దశరథ, బీర్బల్ సింగ్ , గడ్డం నాగరాజు, బూడిది బాబు ,శ్రీరామ్ వెంకటేష్, తదితరులున్నారు.

హుస్నాబాద్‌లో కండ్లకలక కలకలం

- వందలాది విద్యార్థులకు సోకిన వైరస్
- గ్రామాలలో అవగాహన కల్పించని వైనం




నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో వందలాది మంది విద్యార్థులు కండ్ల కలక వ్యాధి సోకింది. హాస్టల్లో వందల మంది విద్యార్థులకు వైరస్ సోకడంతో విద్యార్థులు భయాందోళన గురవుతున్నారు. ఒకరి నుంచి ఒకరికి వచ్చే ఈ వైరస్‌తో పాఠశాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హుస్నాబాద్ మండల పరిధిలోని వివిధ ఆశ్రమ పాఠశాలలో 300కు పైగా విద్యార్థులకు కండ్ల కలక వ్యాధికి గురయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని 15 మంది సిబ్బందికి సైతం కండ్ల కలక బారిన పడి కోరుకుంటున్నారు. హుస్నాబాద్ మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలలో 62 మంది, హుస్నాబాద్ రెసిడెన్షియల్ పాఠశాల 39 మంది, జిల్లాల గడ్డలోని కేజీ టు పీజీ పాఠశాలలో 70 మంది, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 80 మంది, మీర్జాపూర్ ఆశ్రమ పాఠశాలలో ఐదుగురు విద్యార్థులకు, గాంధీనగర్‌లో 30 మంది, హుస్నాబాద్ బీసీ హాస్టల్‌లోని విద్యార్థులకు 17 మందికి వైరస్ సోకింది. కండ్ల కలక వైరస్‌పై గ్రామాలలో వైద్యాధికారులు అవగాహన కల్పించక పోవడంపై వైరస్ విస్తృతంగా సోకుతుందని ఆరోపణలు వస్తున్నాయి. కంలక వైరస్ వ్యాప్తి చెందకు ముందే వైద్యాధికారులు వైరస్‌పై అవగాహన కల్పిస్తే వైరస్ వ్యాప్తి పెద్ద సంఖ్యలో వైరస్ వచ్చి ఉండేది కాదని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ గ్రామాన కండ్లకలక వైరస్‌పై అవగాహన కల్పించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

వైరస్‌పై అవగాహన కల్పిస్తున్నాం

డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సౌమ్య

విద్యార్థులకు వైరస్ రావడంతో వైరస్ సోకిన హాస్టల్లలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశాం. ఒకరి నుంచి ఒకరికి వైరస్ సోకకుండా మరి కొంతమంది విద్యార్థులకు వైరస్‌పై అవగాహన కల్పిస్తున్నాం. వైరస్ చూసిన ప్రతి విద్యార్థికి డ్రాప్స్, డబ్లెట్స్, హెల్త్ ఎడ్యుకేషన్, ముందు జాగ్రత్తలపై వివరిస్తున్నాం. ఐసోలేషన్ లో ఉంచి ఇతరులకు వ్యాప్తి చెందకుండా ఐడ్రాప్స్ అందించాం.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి






నవతెలంగాణ-తొగుట

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండల అధ్యక్షుడు మస్కూరి శంకర్ అన్నారు. శనివారం పచ్చ గడ్డి నోట్లో పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సఫాయి కార్మికులను అనేక ఇబ్బందులు గురి చేస్తుందని ఆరోపించారు. గ్రామాలలో వివిధ రకాల పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రం చేస్తున్న కార్మికులపై కక్ష పూరితంగా వ్యవ హరించడం సరి కాదన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో నిర్ణయం తీసుకోకుంటే సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ గ్రామ పంచాయతీ కార్మికులు నర్సింలు,రాజయ్య, స్వామి, రాములు, మల్లయ్య, నర్సింలు, పరన్జ్యోతి, శ్యామల, కనకవ్వ, రాజమని,మైసవ్వ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనాన్ని రూ.19 వేలు చెల్లించాలని కోరుతూ దుబ్బాక మండలవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారంతో 31 రోజుకు చేరింది. నెల రోజులు నుంచి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలైన సీపీఐ (ఎం) జిల్లా సహాయ కార్యదర్శి జి.భాస్కర్, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కత్తి కార్తీకగౌడ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవిబాబు మహారాజ్, బిఎస్ పి నాయకులు, ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్ నవీన, ఇతర ప్రజా సంఘాలు పంచాయతీ కార్మికుల పక్షాన అండగా నిలిచి వారి పోరాటానికి మద్దతు తెలిపారు. తమ గోడును ఇకనైనా పట్టించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కార్మికులు శ్రీనివాస్ కనకయ్య చంద్రయ్య బాబాయి దుర్గవ్వ లచ్చవ్వ నరసవ్వ, దుర్గయ్య రాకేష్ శేఖర్ పాల్గొన్నారు

నవతెలంగాణ-కొండపాక

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శనివారంతో 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొండపాక మండల పంచాయతీ కార్మికులు బతకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి గుర్తింపు కార్డులు ఇఎస్ఐ,పిఎఫ్ ప్రమాద బీమా, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘం మండల అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు కార్మికులను భయభ్రాంతులకు గురి చేయడం మానుకొని సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేయకుండా సంఘీభావం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం వరకు సమస్యలు పరిష్కరించకపోతే గ్రామాలలో నీళ్లు కరెంటు కూడా బందు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆరుట్ల నర్సింలు నాయకులు సాయికుమార్ రవి రాజు నర్సింలు యాదయ్య మల్లేశం లక్ష్మి బాలవ్వ మల్లవ్వ నరసవ్వ నాగరాణి లచ్చవ్వ మణెమ్మ నాగవ్వ వజ్రవ్వ పుష్ప రజిత పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామపంచాయతీ పరిధిలో పని చేస్తున్న ప్రైవేటు వర్కర్లని అడ్డుకొని పుష్పగుచ్ఛం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జిపి కార్మికులు చేపట్టిన సమ్మె 31వ రోజుకు చేరుకుంది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మాట్లాడిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగతా శాసనసభ్యులు కూడా గ్రామపంచాయతీ కార్మికులపై మాట్లాడాలని మండల జేఏసీ నాయకురాలు జీడికంటి కనుకవ్వ, పెరుమని పోశవ్వ, నీళ్ల కలవ్వ, కందికట్ల యాదవ్వ, బాలనరసవ్వ తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా జేఏసీ నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల నాయకులు చిట్యాల కనకయ్య , పిల్లి రవీందర్, అంకని పరుశురాములు, మల్లయ్య, బిల్లం బాలయ్య,బాలనరసవ్వ, చేర్యాల రామస్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాతనే నిర్మాణ పనులు చేపట్టాలి



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని హనుమాన్ తండా గ్రామపంచాయతీ నిర్మాణం పనులను ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాతనే గ్రామపంచాయతీ నిర్మాణం పనులు చేపట్టాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మండల అధ్యక్షుడు ధారావత్ దీప్లా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా హనుమ తండలో గ్రామ పంచాయతీ నిర్మాణం పనులకు ముగ్గు పోయడాన్ని ఆయన అడ్డుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తండాలను అభివృద్ధి చేసేందుకు నూతన గ్రామపంచాయతీ భవనాల కోసం నిధులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ కావాలనే తన ఇంటి ముందు గ్రామ పంచాయతీ నిర్మాణం పనులు చేపడుతున్నారని ఆరోపించారు. ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాతనే గ్రామంలో గ్రామ పంచాయతీ నిర్మాణం పనులను చేపట్టాలని ఆయన సర్పంచ్‌ను అధికారులను ఆయన కోరారు. దీనికి సర్పంచ్ సానుకూలంగా స్పందించి రెండు రోజులు గడువిచ్చినట్లు ఆయన తెలిపారు

శిశు సంక్షేమం కేసీఆర్ లక్ష్యం

- జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ



నవతెలంగాణ-గజ్వేల్

శిశు సంక్షేమ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక లక్ష్యంతో పనిచేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. శనివారం పట్టణంలో చిల్డ్రన్ ఆస్పత్రి వంద పడకల తో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రిని ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు గజ్వేల్ నియోజకవర్గంలో తెలంగాణ ప్రాంతీయ శిశు సంక్షేమ ఆసుపత్రిని నిర్మించడం ఇక్కడ ప్రాంత ఆడబిడ్డలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు శిశు సంక్షేమ ఆస్పత్రిలోనే ప్రస్తావన కావచ్చని ఆమె పేర్కొన్నారు. త్వరలోనే రూ 30 కోట్లతో నిర్మిస్తున్న గజ్వేల్ చిల్డ్రన్ ఆసుపత్రి తెలంగాణకు రోల్ మోడల్ గా మారినట్లు ఆమె చెప్పారు. ఆసుపత్రిలో చిల్డ్రన్ వార్డుకు వెళ్లి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసి పంగా మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సహిన సమీర్, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

హనుమ తండా అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదు

- సర్పంచ్ జాటోత్ రేణుక కాల్ రామ్



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని హనుమతండ అభివృద్ధిని కొంతమంది గ్రామస్తులు అడ్డుకోవడం సరైనది కాదని సర్పంచ్ జాటోతు రేణుక కాల్ రామ్ అన్నారు. సీఎం కేసీఆర్ తండాలను అభివృద్ధి చేసేందుకు నూతన గ్రామపంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. ఆరు నెలలుగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించి స్థలాన్ని ఎవరైనా దాతలు ఇవ్వాలని కోరినా ఎవరూ ముందుకు రాకపోవడంతో తానే స్వయంగా తన సొంత మూడు గంటల భూమిని గ్రామపంచాయతీకి ఉచితంగా ఇచ్చినట్లు ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ నిర్మాణం పనులకు ముగ్గుపోస్తుండడంతో కొంతమంది గ్రామస్తులు అడ్డుకోవడం సరైంది కాదన్నారు. గతంలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ భవనం కోసం ప్రభుత్వం రూ. 10 లక్షల నిధులు మంజూరు చేయడంతో ఎస్టీ కమ్యూనిటీ హాల్‌కు ఎవరు స్థలాన్ని ఇవ్వకపోవడంతో తానే స్వయంగా ఒక గుంట భూమిని ఇచ్చినట్లు ఆమె తెలిపారు. అక్కడ కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభించగానే అప్పుడు కూడా కొంతమంది వ్యక్తులు ఇలాగే అడ్డుపడ్డారని ఆమె తెలిపారు. ఆరు నెలల నుంచి ఆ కమ్యూనిటీ హాల్ పనులు నిలిచిపోయినట్లు ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తన వ్యవసాయ భూమిని సైతం ఉచితంగా ఇస్తుంటే కొంతమంది కావాలనే రాజకీయ కక్షతో తనకు పేరు వస్తుందనే నెపంతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని అడ్డుకునే వారు గ్రామపంచాయతీ నిర్మాణం కోసం ఉచితంగా భూమిని ఇప్పించాలని ఆమె కోరారు

ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా పిల్లి నారాయణ



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ముదిరాజ్ సంఘం నంగునూరు మండల అధ్యక్షుడుగా తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన పిల్లి నారాయణను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నంగునూరు ముదిరాజ్ సంఘం భవనంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తుపాకుల బాల్ రంగం ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ముదిరాజ్‌ల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల కిషన్ ముదిరాజ్, చిన్నకోడూరు అధ్యక్షుడు మేడికాయల వెంకటేశం, సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షుడు యేదుల్ల నర్సింలు, సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షుడు జక్కుల సిద్దిరాములు, నారాయణ రావు పేట మండలం అధ్యక్షుడు సంతోష్ కుమార్, గట్లమల్యాల మత్స్యశాఖ అధ్యక్షుడు ద్యాగల శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు గౌరబోయిన స్వామి,ఆఫీసు వెంకటయ్య, చొప్పరి రమేష్, నంగునూరు మత్స్యశాఖ అధ్యక్షుడు సొప్పరి సాయిలు, కొండిల్ల రాజు, బీనబోయిన కనకరాజు,జంగిటి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, ఆఫీసు నర్సింలు,సొప్పరి ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

ఫ్రీక్వెన్సీ థెరపీతో ఆరోగ్యంగా ఉండొచ్చు



నవతెలంగాణ-సిద్దిపేట

ఎటువంటి మందులు, ఆపరేషన్, సైడ్ ఎఫెక్ట్, రేడియేషన్, లేకుండా శారీరక, మానసిక బాధలను తొలగించే వైద్యం 'ఫ్రీక్వెన్సీ థెరపీ' అని డాక్టర్లు రఘు ఆర్య, రాజులు తెలిపారు. వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో స్థానిక వైశ్య భవనంలో ఫ్రీక్వెన్సీ థెరపీపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ యాద శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ పుల్లూరి శివకుమార్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ తడ్కమడ్ల శంకరయ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, కోశాధికారి బూరుగు వేణుగోపాల్, తిమ్మిశెట్టి విజయలక్ష్మి, పీఆర్వో అయిత శంకర్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం,కూర నాగరాజు, నల్ల రాఘవులు, ఇతర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

బేగంపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సాగిస్తున్న ఆరాచక పాలనకు నిదర్శనం ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు విధించడమేనని.. సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీకి ఊరట లబించడం దేశంలోని న్యాయవ్యవస్థపై ప్రజలకు మరింత విశ్వాసం పెంచిందని తెలంగాణ యువజన కాంగ్రెస్ రీసెర్చ్ విభాగం చైర్మన్, జిల్లాధికార ప్రతినిధి డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీకి లభించిన ఊరటపై శనివారం మండల పరిధిలోని బేగంపేట గ్రామ ప్రధాన కూడలి అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మండల అధికార ప్రతినిధి జనగాం శంకర్, నాయకులు బుర్ర తిరుపతి గౌడ్,శీలం నర్సయ్య,కొరివి లక్ష్మణ్,రాజు,మహేందర్,కొమ్ము కోటయ్య,బుర్ర అంజయ్య,పిట్టల అరుణ్, కొరివి కనకయ్యలు పాల్గొన్నారు.

అంబేద్కర్ వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ శ్రేణులు

పాత పథకాలను పాతరేస్తూ కొత్త పథకాల పేరుతో ఆశచూపుతూ ప్రజలను మభ్యపెట్టి మళ్లీ అధికారం చేజిక్కించుకోవాలని బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత పాలన సాగిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల బీసీలకు రూ.లక్ష సహాయమందజేస్తామని దరఖాస్తులు స్వీకరించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దరఖాస్తుదారులందరికి సహాయం అందజేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహనికి కాంగ్రెస్ శ్రేణులు వినతిపత్రం అందజేశారు. నాయకులు రొడ్డ మల్లేశం, కొంకటి రాములు,గూడెల్లి శ్రీకాంత్,జనాగం శంకర్, దోనే వెంకటేశ్వర రావు,మహేందర్, జీల లింగం, రంగోని రాజు, ఉపేందర్, నరేందర్ రెడ్డి,బిగుళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

అమరసింహ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-మర్కుక్

అన్ని దానాలకన్న విద్యాదానం గొప్పదని, కృషి ఫామ్స్ అధినేత అమరసింహ సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో గల ప్రాథమిక కొన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులకు కృషిఫామ్స్ అధినేత శ్రీ అమరసింహ తన స్వంత ఖర్చులతో ఉచితంగా బ్యాగ్స్ , స్కూల్ డ్రెస్, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి మహనీయుడిగా మార్చే శక్తి విద్యకే ఉంటుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతున్న అనుకు లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ఉపసర్పంచ్ కానమైన రాజు, వార్డు సభ్యులు చింతకాయ శ్రీను, నాయకులు బచ్చలి జాహంగీర్ తదితరులున్నారు.

లైబ్రరీస్‌పై ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలి

నవ తెలంగాణ-మెదక్ టౌన్

ఫెస్టివల్ ఆఫ్ లైబ్రరీస్ అనే ప్రోగ్రాం శనివారం న్యూ ఢిల్లీ లోని ప్రగతి మైదాన్ హాల్ నెం 5 లో సాంస్కృతిక శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రపతి ద్రౌపతిముర్ము ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా నుండి గ్రంథాలయ అధ్యక్షులు దొంతి చంద్రగౌడ్, కార్యదర్శి వంశీకృష్ణ కు ఆహ్వానం రాగి, వారు శుక్రవారం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో చంద్రగౌడు సెమినార్‌నుద్దేశించి ప్రసంగిస్తూ నేటి ప్రపంచంలో లైబ్రరీస్ ప్రాముఖ్యత, తెలంగాణలో చేస్తున్న సేవల గురించి ప్రసంగించారు. లైబ్రరీస్ పుస్తకాల హబ్‌గా చూడాలన్నారు. ఆ దిశగా లైబ్రరీస్‌ను అభివృద్ధి చేయాల్సిన భాధ్యత ఆయా ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణలో గ్రంథాలయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఇదే విధంగా దేశంలోని అన్ని రాష్ట్రాలలో జరగాలని అందుకు కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలన్నారు.



7న చలో తిరుపతి వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-నిజాంపేట

అగస్టు ఏడున తిరుపతిలో జరిగే అఖిలభారత జాతీయ ఓ.బి.సి 8వ మహా సభను విజయవంతం చేయాలని కోరుతూ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. బీసీ ఉద్యమం ద్వారా రాజకీయ నిర్మాణం చేపట్టడానికి జాతీయ మహా సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7న జరిగే బీసీల మహాసభకుబీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడేం శ్రీకాంత్, మల్లిఖార్జున్ గౌడ్, గడ్డంప్రశాంత్ కుమార్,గడ్డం వెంకటేష్, బాయికాడి అంనేయులు, తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన అక్షర కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధిలో మహమ్మద్ నగర్ తండా గ్రామపంచాయతీ పెద్దమ్మ గడ్డ తండాలో గత వారం రోజుల క్రితం బాబు రేణుక దంపతులకు చెందిన పాప అక్షర మృతి చెందారు. రోడ్డు బాగా లేకపోవడం వల్లనే అక్షయ మృతి చెందిందనే విషయం తెలుసుకున్న పీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జి గాలి అనిల్ కుమార్ ఆపదలో నేనున్నానంటూ అందుగులపల్లి నుంచి తాండవరకు తన సొంత ఖర్చులతో మట్టి రోడ్డు వేయించారు రోడ్డు వేయించిన అనంతరం తాండాకు వస్తానని మాట ఇచ్చిన ప్రకారం పనిచేసి శనివారం పెద్దమ్మ గడ్డ తండాకు చేరుకున్నారు పాప అక్షర తల్లిదండ్రులను పరామర్శించారు. మనోధైర్యాన్ని కల్పించి, ఆర్థిక సాయం అందజేశారు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. తెలంగాణ వచ్చిన అనంతరం మన బతుకులు బాగుపడతాయి మన తండాలో బాగుపడతాయి అని ఆలోచనతో ఓట్లు వేసి గెలిపించుకున్న బారాస ప్రభుత్వం కార్యకర్తలు బాగోగులు తప్ప ప్రజలను పట్టించుకునే పాపన పోలేదన్నారు తాండాలను గ్రామపంచాయతీలుగా చేసింది తప్ప పక్క గ్రామపంచాయతీ భవనాలు రోడ్లు వాటర్ ట్యాంక్ పాఠశాలలు ఏర్పాటు చేయలేదన్నారు. తొమ్మిది సంవత్సరాలు పాలనలో తండాలు ఎలాంటి అభివృద్ధి రోచుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలిక మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులు ఉన్నాయన్నారు రానున్న కాలంలో కాంగ్రెస్ పరిపాలన కొనసాగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి నరసాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం సురేష్ నాయక్ శ్రీనివాస్ గుప్తా కాంగ్రెస్ కార్యకర్తలు సంజీవరెడ్డి విజయదశరెడ్డి గుత్తి సుదర్శన్ యాదయ్య అనుగులపల్లి రమేష్ గౌడ్ సురేష్ చందర్ ప్రేమ్ దాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు

గిరిజన బిడ్డ రమేష్ నాయక్‌కు మంచి భవిష్యత్ కల్పిస్తా

రమేష్ నాయక్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్

గిరిజన బిడ్డ రమేష్ నాయక్ కు రాజకీయంగా మంచి భవిష్యత్ కల్పిస్తానని .నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్ జన్మదిన వేడుకలను పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్



నాయక్, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, అభిమానుల మధ్య రమేష్ నాయక్



కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ రమేష్ నాయక్ నిరుపేద ప్రజలకు ఎన్నో సేవలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. రమేష్ నాయక్ తనకు నమ్మిన బంటు అని తాను ఎమ్మెల్యేగా గెలుపొందడానికి రమేష్ నాయక్ కష్టపడ్డారని గుర్తు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయక్ అభిమానులు భారీగా తరలివచ్చి రమేష్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు హైదరాబాద్ వెళ్లి మార్గంలో ఉన్న సేవాలాల్ మహారాజ్ మందిరం నుంచి ఓపెన్ టాప్ వాహనంపై రమేష్ నాయక్‌ను ఎక్కించి డీజే సౌండ్లతో అభిమానుల మధ్య రమేష్ నాయక్‌ను ర్యాలీగా కళ్యాణ మండపం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ నాయకులు అశోక్ గౌడ్, చంద్రశేఖర్, అంబల్ల బిక్షపతి,, రమణ గౌడ్ హబీబ్ ఖాన్,



శ్రీనివాస్ రెడ్డి, రిజన సంఘం నాయకులు శివాజీ నాయక్, రాము, సురేష్ నాయక్,, తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రచార కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో కత్తి కార్తీక

నవతెలంగాణ - నార్సింగి



గాంధీ భవన్‌లో టీపీసీసీ ప్రచార కమిటీ యొక్క కార్యనిర్వహక కమిటీ తొలి సమావేశం ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కమిటీ కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఇంఛార్జి మాణిక్ రావు థాక్రే, సెక్రెటరీ ఇంఛార్జి మన్సూర్ అలీ, ఏఐసీసీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరీ లు పాల్గొన్నారు. 5 గంటలపాటు నడిచిన ఈ సమావేశం లో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల ప్రణాళికలు, రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమాల గురించి, జిల్లాల వారీగా ఎన్నికల వ్యూహ రచనపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులతో పాటు టీపీసీసీ కార్యనిర్వహక సభ్యురాలు, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు, ఎంపీ లు, మాజీ ఎమ్మెల్యే ఎంపీలు కూడా హాజరయ్యారు.

తౌర్యా నాయక్ మృతి తీరని లోటు

కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-నార్సింగి

తౌర్యా నాయక్ మృతి పార్టీకి తీరని లోటని, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, పీ.ఏ.సీ.ఎస్ మాజీ చైర్మన్, నార్సింగి మండల మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తౌర్యా నాయక్ అతని కుమారుడు అంకిత్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శనివారం పెద్ద తండా గ్రామంలో సర్పంచ్ ఛత్రియా నాయక్ ఆధ్వర్యంలో సంతాపసభను ఏర్పాటు చేశారు. ఈ సంతాప సభకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. తౌర్య నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తౌర్య నాయక్ అతని కుమారుడి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం తౌర్య కుటుంబానికి ఎంపీ తన స్వంత డబ్బులు మూడు లక్షల రూపాయలను అందజేశారు. అనంతరం నార్సింగి ఎంపీపీ సబితా రవీందర్, చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, నార్సింగ్ జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకుడు తౌర్యా నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక



పార్టీ నాయకుడు మామిడి మోహన్ రెడ్డి, నార్సింగి ఎంపీపీ సబితా రవీందర్, నార్సింగి జడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, చేగుంట జెడ్పిటిసి ముదం శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ యేన్నం లింగారెడ్డి, చెగుంత ఏ.ఎం.సీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, చేగుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మంచి కట్ల శ్రీనివాస్, నార్సింగి ఎంపీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ నార్సింగి మండల అధ్యక్షుడు మైలారం బాబు, తో పాటు ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు భరోసాగా ఉచిత వైద్య శిబిరాలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఆరోగ్య భరోసా ఇచ్చేలా ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తూప్రాన్ ఎస్ఐ శివానందం పేర్కొన్నారు. జి.యం.అర్ వరలక్ష్మి ఫౌండేషన్, సీ.యం.ఆర్ హాస్పిటల్‌ల ఆధ్వర్యంలో తూప్రాన్ మండలంలోని ఇమాంపుర్ గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తూప్రాన్ ఎస్ ఐ శివానందం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని, ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న జి.యం.అర్ వరలక్ష్మి ఫౌండేషన్, సి.యం.అర్ హాస్పిటల్ వారిని అభినందించారు. సి.యం.అర్ హాస్పిటల్ సిబ్బంది దుర్గాప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, సి.యం.అర్ హాస్పిటల్ అనుసంధానంతో ప్రతి నెల ఉచిత వైద్య శిబిరలను నిర్వహిస్తామన్నారు. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతు దాదాపుగా 100 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. డాక్టర్ రియాజ్, డాక్టర్ స్రవంతి అధ్వర్యంలో రోగులకు బి. పి., షుగర్, సాధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ ఐ శివానందం, సర్పంచ్ ఎల్లం, వార్డు సభ్యులు, జి.యం.అర్ హైవేస్ సిబ్బంది ప్రవీణ్ కుమార్, వసంత్ సాయి, శ్రీనివాస్,గోపి,పొచాలు, సీ.యం.అర్ హాస్పిటల్ పి ఆర్ ఓ దుర్గా ప్రసాద్ రెడ్డి, కోఆర్డినేటర్ మధు యాదవ్, రాజ్ నారాయణ, ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎక్జిక్యూటివ్ శ్రీనివాస్, ప్రజలు పాల్గొన్నారు.

సాయిచంద్ సంస్మరణ సభను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ-టేక్మాల్



ఇటీవల మృతి చెందిన రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయి చంద్ సమస్మరణ సభ విజయవంతం చేయాలని నియోజకవర్గ సమస్మరణ సభ అధ్యక్షులు మొగులయ్య అన్నారు. శనివారం టేక్మాల్‌లో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, మార్పు కోసం ప్రజల అభివృద్ధి కోసం తన గానం చే, ప్రజలందరిని చైతన్య పరుస్తూ రాష్ట్ర నలుమూలల తిరుగుతూ ఊరూరా పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారని గుర్తు చేశారు. గుండెపోటుతో మరణించిన ఆయన మరణ వార్తను జీర్ణించుకోలేని ప్రజలు ప్రజా సంఘాల వారు ఆయనను స్మరించుకోవడం కోసం ఆగస్టు 15వ తేదీన జోగిపేటలో సమస్మరణ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, సర్పంచ్ లు గోపాల్, రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు దుర్గయ్యలు ఉన్నారు.

రాహుల్ సభ్యత్వం వెంటనే పునరుద్ధరించాలి

నవతెలంగాణ-నార్సింగి



రాహుల్ గాంధీ జైలు శిక్షపై సుప్రీమ్ కోర్టు స్టే విధించడంతో పార్లమెంట్‌లో ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని డీసీసీ నాయకులు ఈరప్ప యాదగిరి యాదవ్ డిమాండ్ చేశారు. కొన్ని విచ్ఛిన్నకర శక్తులు పన్నిన కుట్రలో భాగంగానే రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వం రద్దుకు ప్రయత్నించాయని కానీ చివరలో రాజ్యాంగం, న్యాయం గెలిచందదన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం స్ఫూర్తితోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని అన్నారు.


విద్యార్థుల కనీస సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు తొలిమెట్టు

నవతెలంగాణ-నిజాంపేట




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. భాష, గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు విద్యాబోధన సులభంగా అర్థమయ్యే ...

నవతెలంగాణ-వెల్దుర్తి




గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువ

నవతెలంగాణ-చేగుంట



వర్షాకాలం వరి పంట పిలక దశలో కాండం తోలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ అన్నారు. మండలంలోని బోనాల గ్రామంలో శనివారం రైతు రమేష్ వరి పంటను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో వరి పంటలో కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) ఉధృతి అక్కడక్కడ గమనించడం జరిగిందన్నారు. వరి పైర్లు పిలకదశలో ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పిలకదశలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. కావున వీటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, కనకరాజు, రైతు రమేష్ పాల్గొన్నారు.

ఎలక్షన్ల లబ్ధి కోసమే కేసిఆర్ వాగ్దానాలు

నవతెలంగాణ-నిజాంపేట

ఎలక్షన్ల లబ్ది కోసమే కేసీఆర్ పలు వాగ్దానాలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కన్న గారి లింగం గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ రైతుల రుణాలు బ్యాంకులో ఎంత ఉంటే అంత రుణ మాపి చేసిందని, ప్రస్తుతము ఎంత రుణం తీసుకున్నారో అంతే మాఫీ చేస్తామంటూ బ్యాంకు అధికారులు చెప్పుతున్నారన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికలలో ఓడిపోతుందని తెలుసుకున్న కెసిఆర్ ఇప్పుడు అన్ని మాపి చేస్తున్నారని ఓటమి భయం ...

ఈవీఎంలపై ఓటర్లందరూ అవగాహన కలిగియుండాలి

నవతెలంగాణ-చిన్నశంకరంపేట

వాడని ఖాతా సొమ్ము సెప్టెంబర్ 8 తేదీ పొందాలి

నవతెలంగాణ -దుబ్బాక : పదేళ్లుగా ఎలాంటి లావాదేవీలు చేయని, వాడకుండా ఉన్న ఖాతాలు రద్దు చేయబడతాయని, ఆ ఖాతాల్లో ఉన్న సొమ్మును పొందేందుకు సెప్టెంబర్ 8 వరకు అవకాశముందని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ (డి.సి.సి.బి) దుబ్బాక బ్రాంచ్ మేనేజర్ బద్దం మహేందర్ రెడ్డి తెలిపారు. పదేళ్లుగా ఎలాంటి లావాదేవీలు నిర్వహించని ఖాతాలు "డెఫ్ అకౌంట్స్" గా పరిగణించబడతాయన్నారు. అలాంటి ఖాతాల్లో ఉన్న డబ్బులను 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' రికవరీ చేసుకుంటుందని స్పష్టం చేశారు. ఇలాంటివే తమ బ్యాంకులో సుమారు 253 ఖాతాలున్నట్లు గుర్తించామన్నారు. ఈ ఖాతాల్లో ఉన్న సొమ్మును పొందేందుకు నామిని, సంబంధీకులు తమ డీసీసీబీ దుబ్బాక శాఖలో సెప్టెంబర్ 8 కల్లా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు డీసీసీబీ అధికారులను సంప్రదించాలన్నారు.

శ్రీ సంతోషిమాత దేవాలయ హుండీ ఆదాయం రూ 1,74,501

నవ తెలంగాణ-సిద్దిపేట

శ్రీ సంతోషిమాత దేవాలయములో ఉన్న 6 హుండీలలో మార్చి 29 నుంచి ఆగస్టు 5 వరకు, 130 రోజులకు హుండీలు లెక్కింపు చేయగా రూ 1,74,501 వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ మాంకాల నవీన్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పరిశీలకులు రవి కుమార్, శరభేశ్వరస్వామి స్వామి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి విశ్వనాథ్ శర్మ పర్యవేక్షణలో ఉండి లెక్కింపు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చికిలం అమర్, గాదగోని సత్యం గౌడ్, కొమురవెల్లి కళ్యాణి, గరిపల్లి సువర్ణ, ఎక్స్అఫిషియో సభ్యులు శాకం మధుసూధన్ శర్మ, ఆలయ పూజారి పి.రామకృష్ణ, సిబ్బంది శంకర్, మాజీ ధర్మకర్త మాదుర్తి, శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు ...

5వ వార్డులో నడుస్తూ చెత్త వేరుట కార్యక్రమం

నవ తెలంగాణ-సిద్దిపేట

ఆరుబయట పనికిరాని వస్తువులను వేయకూడదు

నవ తెలంగాణ-సిద్దిపేట

ఆర్టీసీ బిల్లును గవర్నర్ ఆమోదించాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించాలని ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేశారు. ఆర్టీసీ బిల్లును ఆమోదించాలని కోరుతూ శనివారం ఆర్టీసీ కార్మికులు సిద్దిపేట బస్ డిపో ముందు ఉదయం బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన బిల్లును, గవర్నర్ ఆలస్యం చేయడం తమకు ఇబ్బందికరమన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే కార్మికులందరికీ మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎన్ మల్లేశం, కే ఎం రెడ్డి, ఎన్ పి రాములు, కె శ్రీనివాస్, ఏ ఎస్ నారాయణ, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ ద్వారా బోధన అంశాలు

నవతెలంగాణ-నంగునూరు : పాఠ్యాంశాల శిక్షణ ద్వారా బోధనకు ఉపయోగపడే అంశాలు తెలుస్తాయని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి తెలిపారు. శనివారం నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ గణిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదవడం, రాయడం వంటి ప్రక్రియలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లు మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీమా రక్షణ కల్పించు కోవాలి

నవ తెలంగాణ-గజ్వేల్ : లైఫ్ ఇన్సూరెన్స్ మనిషికి ఎంత ప్రాముఖ్యమో మనిషి జీవితంకు మొక్కలు నాటడం కూడా అంతే ప్రాముఖ్యం అని గజ్వేల్ ఎల్ఐసి మేనేజర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గజ్వేల్‌లో ఎల్ఐసి కార్యాలయం ప్రారంభమై 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16 వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పేద ధనిక తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎల్ఐసిలో బీమా పాలసీలు తీసుకొని తమ జీవితాలకు కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చితే తనకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-చేర్యాల : జనగామ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చినట్లయితే తనకు అవకాశం కల్పించాలని బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ తనయుడు కిరణ్ కుమార్ గౌడ్ సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. చేర్యాల మండల కేంద్రంలో శనివారం కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ పిలుపుమేరకు 2014లో ఎమ్మెల్సీ హోదాలో మానాన్నతోపాటు తాను పార్టీలో చేరామని, ఎమ్మెల్సీగా రెన్యూవల్ చేస్తామని ఇచ్చిన హామీ, ఇప్పటి వరకు ఏ పదవి ఇవ్వలేదన్నారు. తమతో పాటు చేరిన వారికి పలు దపాలుగా పదవులు ఇచ్చారని తెలిపారు.పార్టీ అభ్యర్థిని మార్చినట్లైతే స్థానిక బీసీ నాయకుడైన తనకు అవకాశ కల్పిస్తే, మానాన్న క్యాడర్‌తోపాటు పార్టీలకతీతంగా బహుజన నాయకులు మద్దతు తెలుపుతామని బహిరంగంగానే గ్రామాలకు వెళ్లే ముందుకొచ్చి చెపుతున్నారన్నారు.

ఎంపీపీ పురం నవనీత రవిని పరామర్శించిన ఎంపీ

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



మనోహరాబాద్ ఎంపీపీ నవనీత రవి మాతృమూర్తి మూడు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం ఆయన స్వగ్రామం కళ్లకల్‌లోని రవి నివాసానికి వచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్ ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, రంగయ్యపల్లి సర్పంచ్ నాగభూషణం, నాయకులు పంజ బీక్షపతి, నాగులపల్లి సర్పంచ్ భగవాన్ రెడ్డి, వార్డు సభ్యులు బంటు శ్రీశైలం పెద్దింటి చంద్రయ్య నాయకులు రాహుల్ రెడ్డి, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం పోలంపల్లి గ్రామం ప్రమాద వైశ్యత్తు మరణించిన భాగ్య కుటుంబం, అలాగే రెడ్డి పల్లి గ్రామానికి చెందిన రవీందర్ అమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న ప్రజాహిత ఫౌండేషన్ అధినేత, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి శనివారం వారి కుటుంబీకులను పరామర్శించారు. వారి కుటుంబాలకు రూ,5000 ల ఆర్థిక సాయం అందజేశారు. అన్ని విధాల ఆదుకుంటామని వారికి భరోసా కల్పించారు.

మృతుల కుటుంబాలకు కత్తి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నార్సింగి



దుబ్బాక నియోజకవర్గంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు, తెలంగాణ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్, వారి అనుచరులు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఎవ్వరికీ కష్టం వచ్చినా తానున్నానని ఆదుకుంటున్నారు. నార్సింగి పట్టణ కేంద్రానికి చెందిన తిప్పరమైన పోచమ్మ (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పట్టణానికి చెందిన రవి (45) గుండె పోటుతో మృతి చెందాడు. కత్తి కార్తీక గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నార్సింగి పట్టణ అధ్యక్షుడు కుమ్మరి రవీందర్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ వారికి ఎల్లప్పుడూ తోడ్పాటు నందిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్ తో పాటు భీమగారి కిషన్, ఎండీ ఖుర్షీద్, అబ్దుల్ ముజీబ్, ప్రభాకర్, గువ్వలేగి బిక్షపతి, లంబాడీ పంతులయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల మధ్య ఉన్న వైన్స్‌ను తొలగించాలి

ఎడికి వినతి పత్రం ఇచ్చిన ఏబీవీపీ

నవ తెలంగాణ-మెదక్ టౌన్



హవేలీ ఘన్పూర్ మండలంలో రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల మధ్య ఉన్న వనదుర్గ వైన్స్ ను తొలగించాలని కోరుతూ ఎబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎడికి వినతిపత్రం అందజేశారు. కేజీబీవీ పాఠశాల, బిఎడ్ కళాశాల, ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ పాఠశాల ఉన్న ప్రాంతంలో వైన్స్ గత కొన్ని రోజులుగా కొనసాగుతోందని, దీని వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎబీవీపీ నాయకులు తెలిపారు. మద్యం తాగిన ఆకతాయిలు రోడ్డుపై విచ్చలవిడిగా తిరగడం వల్ల విద్యార్థులంతా భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు అనుక్షణం తిరిగే ప్రాంతంలో జరగరాని అనర్థాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని, విద్యాలయాల వద్ద మద్యం షాపులు ఉండకుండా చర్యలు తీసుకొని, హవేలీఘన్పూర్‌లో గల మద్యం విక్రయించే దుకాణాన్ని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఉదయ్ కిరణ్, కార్యకర్తలు వర్షిత్, అనిల్, మారుతి, చిన్న మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా తెలంగాణ ప్రభుత్వం వైపు

నవ తెలంగాణ -గజ్వేల్

ప్రజలంతా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైపు ఉన్నారని రాష్ట్ర ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం వర్గల్ మండలంలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన ముదిరాజులందరూ తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముదిరాజులందరికీ పెద్దపీట వేశారన్నారు. చౌదర్పల్లి గ్రామ ముదిరాజుల అందరూ



ఫిషరింగ్ సొసైటీ ఏర్పాటు చేశామన్నారు. త్వరలో చౌదర్పల్లి గ్రామ ముదిరాజ్ అందరికీ ఫిషరింగ్ సొసైటీని ఏర్పాటు చేస్తామని భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఏటా 100కోట్ల రూపాయలతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 2లక్షల మెట్రిక్ టన్నులకు పైగా మస్త్య సంపద పెరిగిందన్నారు.గత ప్రభుత్వాల హయాంలో చేపలను దిగుమతి జరిగేదన్నరు,కానీ ముఖ్యమంత్రి కేసీఅర్ సారథ్యంలో ఇతర రాష్ట్రాలకు చేపలను ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం రోజురోజుకు దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.

జాతీయ మహా ధర్నాను జయప్రదం చేయాలి

నవ తెలంగాణ హత్నూర



ఈ నెల 9, 10వ తేదీల్లో కలెక్టర్ ఎదుట నిర్వహించనున్న జాతీయ మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ ప్రసాద్, కార్మికులు మంగలి శోభ, నరసమ్మ, సుజాత, రాణి, మమత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచ్ తిమోతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ జహీరాబాద్



కొడుకారుపల్లి సర్పంచ్ తిమోతి పార్టీలో క్రమశిక్షణ గల సర్పంచ్ గా ఎదగడం ఎంతో హర్షించదగ్గ విషయమని రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. శనివారం మొగుడంపల్లి మండల్ గోటిగార్పల్లి గ్రామ సర్పంచ్ తిమోతి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ లో రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ ఆఫీసుకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ శాలువా కప్పి విశేష జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూముకుంట సర్పంచ్ రాజు, రాయిపల్లి సర్పంచ్ విజయ్, బాలరాజ్ ,విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ నారాయణఖేడ్



నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఏరియాలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను శనివారం వివరించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ సమన్వయకర్త నివర్ధి, అంగన్వాడీ టీచర్స్, తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలకు మరమ్మతులు

నవతెలంగాణ జహీరాబాద్



ఎస్‌బీహెచ్ కాలనీలో విద్యుత్ దీపాలు వెలగకపోడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయని బీజేపీ మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పడాలి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని రెడ్డి శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నందుకు శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాహిత ఫౌండేషన్ పక్షాన అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉమ్మడి నరసింహారెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ రామచంద్రాపురం

శ్రీ సరస్వతి విద్యాపీఠము నిర్వహణలో ఉన్న 5 విద్యా భారతి పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. శని, ఆదివారం రెండు రోజులు ఈ శిక్షణ తరగతులు సుమారు 200 మంది ఉపాధ్యాయులకు తెలుగు, హిందీ, ఆంగ్లము, గణితము, జీవశాస్త్రము, భౌతిక శాస్త్రము, రసాయన, సాంఘిక శాస్త్రాలలో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని నిర్వాకులు తెలిపారు. శనివారం ప్రారంభమైన ఉద్ఘాతన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠ నిర్వాహకులు అర్థ చంద్రప్రకాష్ రెడ్డి , కృష్ణమాచార్యులు, సాంబశివరావు, పాఠశాల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, అవధాన్లు, గాల్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, అన్నదానం శ్రేష్టమైనవి

నవతెలంగాణ రామచంద్రాపురం

సమాజ సేవలో విద్యా, వైద్యం, అన్నదానం చాలా శ్రేష్టమైనవి అని శ్రీ దత్త విజయానంద స్వామిజీ తెలిపారు. భారతి నగర్ డివిజన్లోని ఎల్ఐజీ లోగల శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో 20వ చాతుర్మాస్య వ్రత దీక్ష మహోత్సవము గత కొన్ని రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నది. ఈ సందర్భంగా శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో 20వ చాతుర్మాస్య వ్రత దీక్ష మహోత్సవము నిర్వహిస్తున్నామని అన్నారు. నిత్యం వివిధ రకాల పూజలతో ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో చేస్తున్నామని తెలిపారు. జూలై 3 నుండి సెప్టెంబర్ 9 వరకు గురు పూర్ణిమ, దత్తయాగము, శ్రీ మార్కండేయ పురాణము, నవగ్రహరాశి దేవతా సమేత నక్షత్రయాగము, విష్ణు సహస్రనామ కోటి తులసి పూజ, కోటి కుంకుమార్చన, శత చండీయాగము వంటి విశేష పూజలను మూడు నెలల పాటు నిర్వహిస్తున్నామని అన్నారు. వీటితోపాటు హోమాలు, అన్నదానాలు, సంగీత సేవ, ప్రవచన సేవ, ఉతి భిక్ష, ఉభయ సేవ, ప్రవచన సేవ, శ్రీ చక్రార్చన వంటివి కాకుండా భక్తులకు వైద్య సేవలు చేస్తున్నామని తెలిపారు. లోక కళ్యాణార్థం జరుగుతున్న ఈ విశిష్ట పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

సీసీ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి



నవతెలంగాణ జోగిపేట

జోగిపేట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం అవార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో వేస్తున్న సిసి రోడ్డు పనుల్లో నాణ్యత లోపం కనిపించకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆమె సూచించారు. వార్డు అభివృద్ధికి విడుదలవారీగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దమే తమ ధ్యేయమన్నారు. వార్డు ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తమకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు.

అమృతం కన్న తల్లిపాలే మిన్న

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం మల్చేరుతండా అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యమని అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని,ఈ పాలే బిడ్డ యొక్క ఆరోగ్యాన్ని కాపాడతాయని తెలిపారు. అమృతం కన్నా తల్లిపాలే మిన్న అని, పసిబిడ్డకు తల్లి పాలను మించిన ఆహారం ప్రపంచంలో ఏదీ లేదన్నారు. తప్పనిసరిగా తల్లులు ఆరు నెలల వరకు బిడ్డకు పాలు పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య మల్లేష్, పంచాయతీ సెక్రెటరీ రవీందర్ నాయక్, ఏఎన్ఎం చంద్రకళ, అంగన్వాడీ టీచర్స్ సరిత, రాజేశ్వరి, ఆశా నిర్మల,తదితరులు పాల్గొన్నారు.

యువతకు లర్నింగ్ లైసెన్స్ అందజేత

నవతెలంగాణ-తొగుట: ఎంపీ కృషితో నియోజకవర్గంలో 14 వేల మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందిస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తం గా నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని సిద్దిపేటలో వారు పరిశీలించారు. మండలంలోని గుడికందుల, తుక్కాపూర్, లింగంపేట, చందాపూర్, ఘనపూర్, జప్తిలింగారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన యువకులకు లర్నింగ్ లైసెన్స్ పత్రాలు అందించారు. కార్యక్రమంలో కోఅప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, సర్పంచ్ బొడ్డు నర్సింలు,ఎంపీటీసీ కొమ్ము శరత్, ఉప సర్పంచులు సురేష్ గౌడ్,రాజి రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు బక్క కనకయ్య, మంగ నర్సిం లు, బుర్ర నర్సింలు, ఐలయ్య, బైరారెడ్డి, చందు రెడ్డి, నంట పరమేశ్వర్ రెడ్డి, బాలరాజు, ఈశ్వర్, రాజశేఖ ర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పందులు మృతి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం అంతక పేట గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో శుక్రవారం సాయంకాల సమయంలో పందులు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. బాధితుడైన బదనాపురం నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం ఊరు చివర ఒక గుంటలో పందులను మేపడానికి విడిచి పెట్టాడు. అప్పటికే ఆ నీటి గుంటలో విద్యుత్ వైరు పడి ఉంది. ఈ పందులు నీటి గుంటలోకి దిగగానే షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాయని అన్నారు. తాను జీవన ఉపాధి కోసం పందులను పెంచుకుంటున్నానని, అవి మరణించడంతో 80 వేల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు ఆ తీగను సరి చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని, ప్రభుత్వమే నన్ను ఆదుకోవాలని కన్నీటి పర్యంతమయ్యారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు ఛలో అసెంబ్లీ

నవ తెలంగాణ - సిద్దిపేట: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగం గురించి చర్చించి, సమస్యలు పరిష్కారం చేయాలని, నూతన విద్యావిధానం 2020 ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరుతూ ఆదివారం చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్ తెలిపారు. శనివారం మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడేళ్ళుగా రూ 5,177 కోట్లు పెండింగ్ స్కాలర్ షిప్స్, పెండింగ్ రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయలేదని అన్నారు. గురుకులాలు, కెజిబివిలు,మోడల్ స్కూల్స్ లో సమస్యలు అలాగే ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయలేదని అన్నారు. మెస్ బిల్లులు విడుదల చేయలేదని, యూనివర్శిటీలలో ఫీజులు పెంచి ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో భారీగా ఫీజులు పెంచారని, విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేయాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మాణం చేయాలని, కోఠి ఉమెన్స్ యూనివర్శిటీకి నిధులు ఇవ్వాలని,ఈ అంశాలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చేయాలని కోరారు. రాష్ట్రంలో బిజెపి తెస్తున్న నూతన విద్యావిధానం కూడా అమలు చేయలేమని తీర్మానం చేయాలని కోరారు.

వీఆర్ఏలకు ఓటాబండీ విధానం కొనసాగించాలి


నవ తెలంగాణ దౌల్తాబాద్: ఓటాబందీ పద్ధతిలోనే గ్రామ రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తున్న వారిని (వీఆర్ఏ) క్రమబద్ధీకరిస్తే వేల కుటుంబాల జీవితాలు ఆగమయ్యే పరిస్థితిలో నెలకొన్నాయని వారిని పాత పద్ధతిలోనే కొనసాగించి ఓటాబందీ వీఆర్ఏలుగా (ఉద్యోగం) విధులు నిర్వహిస్తున్న వారి కుటుంబాలు ఏడాది లేదా రెండు సంవత్సరాలకు ఒకసారి వంతులవారీగా మారుతూ పనిచేసే వారి కుటుంబాలు పోషించుకుంటున్నారని ఓటాబందీ వీఆర్ఏల సంఘం మండల నాయకులు మద్దెల స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని శతాబ్దాల క్రితం 0.50 పైసల వేతనం నుండి గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వ అధికారులకు సేవలు అందిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. టిడిపి హయాంలో క్రమ పద్ధతిలో అప్పుడు ఎవరు పని చేస్తున్నారో వారినే పర్మినెంట్ వీఆర్ఏలుగా రికార్డుల్లో పేర్లు నమోదు చేశారు. అయినప్పటిని వారి పేరు మీదనే అప్పటి నుండి ఇప్పటి వరకు ఓటబంది వీఆర్ఏలుగా వంతుల వారిగా విధులు నిర్వహిస్తూ వేతనాలు తీసుకుంటున్నారు. వీఆర్ఏలు మాత్రం పాత పద్ధతిలోనే కొనసాగించాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో ఏపీపీఎస్సి ద్వారా ప్రభుత్వం దాదాపు 3 వేల మంది వీఆర్ఏలను నియమించింది. గతంలో ఎన్నోసార్లు వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలంటూ ఉద్యమాలు నిరసనలు రోజుల తరబడి కొనసాగాయన్నారు. వాటి ఫలితంగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు క్రమబద్ధీకరణ సమస్య ఓ కొలిక్కి వచ్చింది. గత మే నెల 18న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం కేసీఆర్ వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తామని వచ్చిందన్నారు. తాతల కాలం నుండి వెట్టి చాకిరి చేసి 0.50 పైసల పని చేశామని ఇప్పుడు ఒకే వ్యక్తికి ఉద్యోగం కట్టబెట్టడం వల్ల ఓట బంది ద్వారా విధులు నిర్వహించే వేల కుటుంబాలకు ఆర్థిక నష్టం జరగడమే కాకుండా ఉపాధి కోల్పోయి అన్యాయం జరుగుతుందన్నారు. పట్టాదారులు కేవలం 23 వేల మంది మాత్రమే ఉన్నారని, ఓటా బందీ వాటాదారులు 5 లక్షల మంది ఉన్నారని ప్రభుత్వం వీఆర్ఏలను క్రమబద్ధీకరించడం ద్వారా 23 వేల మంది కోసం 5 లక్షల మందికి అన్యాయం చేస్తుందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించాలని పాత పద్ధతిలోనే వీఆర్ఏలను ఓటా బందీ ప్రకారం కొనసాగించాలని డిమాండ్ చేశారు.



లబ్ధిదారులందరికీ దళిత బంధు ఇవ్వాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కరాములు

నవతెలంగాణ-సంగారెడ్డి: లబ్ధిదారులందరికీ దళిత బంధు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం)సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం కేవలకిషన్ భవన్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ దళిత బంధు పథకం కింద ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగో పథకం కింద లబ్ధిదారులుగా ఎంపిక కానివాళ్లు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రతి దళిత కుటుంబానికి పథకాన్ని అందిస్తామని ప్రభుత్వం నమ్మకం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని రాజకీయ దృష్టితో కాకుండా లబ్ధిదారులందరికీ ఇవ్వాలన్నారు. దళిత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి రూ.10 లక్షల సహాయం అందిస్తున్న పథకంలో రాజకీయ జోక్యాలకు తావులేకుండా అమలు చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మల్లేశం, కే.రాజయ్య, అతిమేల మానిక్, బి.రాంచందర్, ఎం.నరసింహారెడ్డి, జి సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు ఏం.నర్సింలు, రేవంత్ కుమార్, ఆర్. శ్రీనివాస్,బి యాదవరెడ్డి, విద్యాసాగర్, యాదగిరి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

1

నవతెలంగాణ

ఆదివారం 6 ఆగస్టు 2023

కంటనీరు పెడుతున్న కౌలు రైతులు


- కౌలు రైతుపై కనికరం లేని సర్కార్
- స్వామినాథం సిఫార్సు అమలు చేయాలి
- రైతులకు కల్పించే సౌకర్యాలు కౌలు రైతులకు వర్తించేలా చూడాలి



నవ తెలంగాణ- గజ్వేల్

సిద్దిపేట జిల్లాలో కౌలు రైతుల పరిస్థితులు కంటనీరు తెప్పిస్తున్నాయి. ప్రభుత్వం గుర్తింపు పొందాలని అనేక రకాలుగా తపన పడుతున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి సదుపాయాలు కల్పించలేక పోతోంది. జిల్లాలో తడి పొలానికి కౌలు రైతులు రూ.పదివేల నుంచి రూ.20 వేల వరకు చెల్లిస్తున్నారు. పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు రూ.పది వేల నుంచి రూ.15 వేల వరకు కౌలు చెల్లిస్తున్నారు. జిల్లాలో 30 వేలమంది కౌలు రైతులు ఉన్నారు. ఎక్కువమంది వరి సాగు చేస్తున్నారు. ఈ నెల 3 నుంచి ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కౌలు రైతులపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని కౌలు రైతులు, రైతు సంఘాలు కోరుతున్నాయి. సర్కారు అందించే ఎలాంటి పథకాలు వర్తించకున్నా సబ్సిడీలు రాకున్నా ఉచిత పథకాలు అందకున్నా పంటలు దెబ్బతింటే పరిహారం రాకున్నా వ్యవసాయ కొనసాగిస్తున్నారు. భూమి కలిగిన రైతులు మాత్రమే ప్రభుత్వ అన్నదాతలుగా పరిగణించడంతో కౌలు రైతు నష్టపోతున్నారు. కనీసం కౌలు రైతుల వివరాలు కూడా అధికారుల వద్ద అధికారికంగా లేకపోవడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనం. జిల్లాలో ఉన్న రైతుల్లో సగం వరకు కౌలు రైతులే ఉన్నారు. వీరికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదు. సిద్దిపేట జిల్లాలో 499 గ్రామపంచాయతీ ఉండగా, మరో 50 వరకు మధిర గ్రామాలున్నాయి. 26 మండలాలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో 50 మందికిపైగా కౌలు చేసుకుంటూ రైతులు బతుకు సాగదీస్తున్నారు. ఈ లెక్కన సిద్దిపేట జిల్లాలో 30 వేల మందికిపైగా కౌలు రైతులు ఉన్నారు. రైతు బంధు, రైతుబీమా పథకాలను వీరికి వర్తించడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో పట్టాదారు పేరు పంటలను విక్రయించుకునే పరిస్థితి ఉంది. కౌలు రైతులు పంట సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్ద తీసుకునే అప్పును మాఫీ చేసే విధంగా పాలసీ తీసుకురావాలని కౌలు రైతులు కోరుతున్నారు. స్వామినాథ్ సిఫార్సులను అమలు చేస్తే మిగతా రైతులకు వచ్చే విధంగానే కౌలు రైతులు లబ్ధి పొందే అవకాశం ఉంటుంది. కౌలు రైతులకు ప్రభుత్వం తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. భూ యజమాల నుంచి కౌలునామా పత్రాలు రాసిచ్చి అంగీకారం తెలిపితే గుర్తింపు కార్డు ఇవ్వొచ్చు. ప్రభుత్వం ఆ దశగా ఆలోచించకపోవడం రైతుల్లో అసంతృప్తి నెలకొంది. ఎక్కడా కౌలునామా పత్రాలు లేవు. కనీసం బ్యాంకు నుండి రుణాలు పొందలేకపోతున్నారు. వడ్డీ వ్యాపారులు వద్ద ఎక్కువగా వడ్డీకి రుణాలు తెచ్చుకొని వ్యవసాయం చేస్తూ తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో కౌలు రైతుల గురించి ప్రభుత్వం మాట్లాడకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

స్వామినాథం సిఫార్సులను అమలు చేయాలి



స్వామినాథం సిఫార్సులను అమలు చేయాలి. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కౌలు రైతులకు అనుకూలంగా చట్టం తీసుకురావాలి. సిద్దిపేట జిల్లాలో 30 వేలకుపైగా కౌలు రైతులు ఉన్నారు. ఇతర రైతులకు మాదిరిగానే అన్ని పంటలను సాగు చేస్తున్నారు. మిగతా రైతులకు ఇస్తున్న మాదిరిగానే రైతు బీమా, రైతు బంధువు, తదితర పథకాలను వారికి కూడా వర్తించేలా చట్టం తీసుకురావాలి.

- ఎల్లయ్య, సీపీఐ(ఎం) నాయకులు

బీజేపీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- 9, 10వ తేదీల్లో మహాపడావ్
- 14న నైట్ విజిల్‌ను జయప్రదం చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్



నవతెలంగాణ - మెదక్

బీజేపీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9, 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు మహాపడావ్, 14న రాత్రి జన జాగరణ పేరుతో జరిగే కార్యక్రమాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఏ.మల్లేశం అధ్యక్షత రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాకులను కొట్టి గద్దలకు వేసిన మాదిరిగా, కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్లకు అప్పగిస్తున్నట్లు ఉందన్నారు. కార్మికుల కనీస వేతనాన్ని రోజుకు రూ.178గా నిర్ణయించడం చూస్తేనే నరేంద్ర మోడీ పాలన ఎవరికి ఉపయోగకరంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇప్పటి వరకు కార్మికుల జీవితాలకు భరోసాగా ఉన్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా మార్చారని దుయ్యబట్టారు. ఈ లేబర్ కోడ్లు అమలులోకి రాకముందే దేశంలో పారిశ్రామిక వేత్తలు 8 గంటల పని విధానాన్ని 12 గంటల పనికి బలవంతంగా మార్చి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఈ ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చినట్లు అయిందన్నారు. ఇప్పటివరకు పర్మినెంట్‌గా ఉన్న కార్మికులను కాంట్రాక్టు వ్యవస్థలోకి బలవంతంగా మారుస్తున్నారని విమర్శించారు. గతంలో కార్మిక చట్టాలను అమలు చేయని యజమానులపై కార్మిక శాఖ కేసులు నమోదు చేసిందన్నారు. ప్రస్తుతం కార్మిక చట్టాలను మార్చడం ద్వారా కార్మిక శాఖ అధికారాలు కత్తిరించి, అడిగే వారిని అణచడం కోసం పోలీసు అధికారులు పెంచారన్నారు. దేశ సంపదకు కార్మికుల జీవితాలకు అండగా ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలు, బ్యాంకులు, పోస్టల్, టెలికాం లాంటి సంస్థలను ప్రైవేట్ కంపెనీలకు కారుచౌకగా అమ్మివేశారని ఆరోపించారు. ఈ దేశంలో ప్రస్తుతం బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులు మళ్లీ వస్తున్నాయని, తెల్ల దొరల పాలన పోయి నల్లోడి దోపిడీ వచ్చిందని మండిపడ్డారు. మోడీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై వస్తున్న నిరసనలు, ప్రజా ఉద్యమాలు అణచడం కోసం మత కల్లోలాలు సృష్టిస్తున్నారన్నారు. ఆనాడు బ్రిటిషను పారదోలడం కోసం ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని గుర్తుచేశారు. అదే స్ఫూర్తిగా ఆగస్టు 9, 10వ తేదీల్లో మహాపడావ్, 14న రాత్రి జనజాగరణ పేరుతో జరిగే కార్యక్రమాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలిపునిచ్చారు. నాగేంద్రరెడ్డి, వెంకట్రాం రెడ్డి, బాలయ్య, రామస్వామి, సతీష్, బాను తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ఇచ్చిన అమీలను నెరవేర్చాలి

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్‌గౌడ్



నవతెలంగాణ - పటాన్ చెరు

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన అమీలను వెంటనే నెరవేర్చాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మున్నూరు కాపు భవన్‌లో కల్లు గీత కార్మిక సంఘం పటాన్ చెరు మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల యాదిలో సామాజిక చైతన్య సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత వృత్తి రక్షణ కోసం, సామాజిక చైతన్యం కోసం పోరాడిన మహనీయులను గుర్తుచేస్తూ ఆగష్టు 2 బొల్లగాని పుల్లయ్య 35 వ వర్ధంతి నుండి 18న సర్వాయి పాపన్న 373 వ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్ర అమరుల యాదిలో పేరుతో జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు జరిపి అమరవీరులత్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామన్నారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి-ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాదిమందికి సామాజికచైతన్యం కల్పిస్తామన్నారు. అమరుల యాదిలో పేరుతో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్శ భిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, దేశిని చిన్న మల్లయ్య పెరుమాండ్ల జగన్నాదం, బొల్లగాని పుల్లయ్య, వర్దేల్లి బుచ్చి రాములు, బైరు మల్లయ్య, వీరగోని చేన్న గౌడ్ తదితర సంఘ నాయకులను స్మరించుకుంటూ ఈ యాత్రలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, యస్. రమేష్ గౌడ్, జిల్లా కమిటి సభ్యులు. శ్రీనివాస్ గౌడ్. కృష్ణ గౌడ్. మల్లికార్జున్ గౌడ్ పటాన్ చెరు నాయకులు ధనరాజ్ గౌడ్. సత్యనారాయణ గౌడ్, బిచ్చగౌడ్. మల్లేశం గౌడ్, శ్రీశైలం గౌడ్. శ్రీనివాస్ గౌడ్. కుమార్ గౌడ్, సత్యనారాయణ గౌడ్. రాజు గౌడ్, అంతం గౌడ్. నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి



నవతెలంగాణ -దుబ్బాక

పిల్లలకు రోగనిరోధక శక్తి తల్లిపాలతోనే లభ్యమవుతుందని, అప్పుడే పుట్టిన పిల్లలకు వెంటనే తల్లిపాలు పట్టించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు.తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14వ వార్డులో గల అంగన్వాడి సెంటర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ తో కలిసి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్లు వెంకట ప్రసాద్, రాము, దుబ్బాక బ్లాక్ కోఆర్డినేటర్ శాంసన్, నాగరాజు పద్మ లావణ్య ఎంపిపి ఎస్ హెచ్.ఎం మాలతి పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత



నవతెలంగాణ రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్లో శనివారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను కార్పొరేటర్ పుష్ప అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ఆడపడుచుల కోసం కళ్యాణలక్ష్మీ వంటి మహోత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. పేద బడుగు బలహీనవర్గాల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువస్తున్నదని అన్నారు. ప్రజలు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, టిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్ నాయకులు నర్సింగ్, కుమార్, దాస్, రాకేష్, ఆర్ ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



నవతెలంగాణ - ఝరాసంగం

ఝరాసంగం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు శనివారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు సుభాష్ రావు, ఏఈఓ జ్ఞానం, డ్రిప్ అధికారి సంగమేశ్వర్, రైతుబంధు కోఆర్డినేటర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏమి ఒరగబెట్టారని కేసీఆర్‌కు పాలాభిషేకం



నవ తెలంగాణ- గజ్వేల్

బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. శనివారం గజ్వేల్ ఆయన మాట్లాడుతూ 2014 లోనే ఈ రైతు రుణమాఫీ హామీ ఇచ్చి అని 9 సంవత్సరాలకు గుర్తుకు వచ్చినందుకు పాలాభిషేకం చేస్తున్నారా అన్నారు. రైతులను నిండా ముంచినందుకు చేస్తున్నారా అని ప్రశ్నించారు. 2018 ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి రైతులు ఓట్లు వేయలేదా అన్నారు. తొమ్మిది సంవత్సరాలకు వడ్డీ పెరిగిపోయిందని, అది ప్రభుత్వమే భరించాలని అన్నారు. కేవలం లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతులు పుస్తెలమ్ముకొని బ్యాంకులో వడ్డీ మాఫీ కింద తాకట్టు పెడుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇది కేసీఆర్ పాపమేమని ఆయన పేర్కొన్నారు.

సఫాయి కార్మికుల వంటావార్పు



నవతెలంగాణ జగదేవపూర్

మండల కేంద్రంలో గల ఎంపిడిఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 30 రోజుకు చేరుకుంది. అందులో భాగంగా శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె సందర్భంగా వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. వట్టిపల్లి కనకవ్వ, లోకుల నర్సింలు కార్యక్రమానికి సహకారాన్ని అందించారు.

రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేటలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చిత్రపటానికి పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. బిజెపి ఒంటెత్తు పోకడకు కోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. ప్రతిపక్షాలపై విషపూరితమైన మాటలు మాట్లాడుతూ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. కార్యక్రమంలో అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, చింతల మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, పంగరాజు, దేవుని రాజు, అక్బర్, చంద్రయ్య, ఎల్లయ్య, బందరపు రాజయ్య, రమణాచారి, నక్క బాలయ్య, పోలు రాజయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, చీకట్ల కొమురయ్య, కనుకయ్య, చంద్రారెడ్డి, పరమేశ్వరి శాంతయ్య, పరశు రాములు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీలో సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ కొండపాక

కొండపాక మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత నూతన కమిటీ నియమించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం, సంజీవ్ కుమార్ మాట్లాడుతూ కొండపాక మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యల వలయంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఉందన్నారు కళాశాలలో బైపా ఉన్నందున కళాశాలకు విద్యార్థులు రావడం లేదు అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న విద్యార్థులు మండల కేంద్రం రావాలంటే కనీసం బస్ సౌకర్యం లేదని అదేవిధంగా కళాశాల పూర్తిగా చెట్లమయంతో కాలేజీ ఉందని అన్నారు కళాశాలలో అటెండర్ కూడా లేరు అన్నారు కొండపాక లో కాలేజీ ఇన్ని సమస్యలతో ఉందని అన్నారు ఇప్పటికైనా అధికారులు కళాశాలలో ఉన్న సమస్యను పూర్తిస్థాయిగా తీర్చాలని డిమాండ్ చేశారు లేనిచో సమస్యల పైన ఉద్యమాల మొదలవుతాయి హెచ్చరించారు అనంతరం కళాశాల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది కళాశాల అధ్యక్షునిగా కార్యదర్శిగా అనుక్కుని ఉపాధ్యక్షులుగా అరవింద్ అనిల్ స్వామి సహకార దర్శిగా ఎన్నుకోవడం జరిగింది కవితను జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.


22న చలో నారాయణఖేడ్ జయప్రదం చేయండి



నవ తెలంగాణ-సంగారెడ్డి

బహుజన సమాజ్ పార్టీ శక్తి ప్రదర్శనను ఈనెల 22న నారాయణఖేడ్‌లో జయప్రదం చేయాలని వాల్ పోస్టర్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చేతుల మీదుగా జిల్లా కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో మొట్ట మొదటి సరిగా శక్తి ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్ స్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరవుతారని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులు మేధావులు, శ్రేయోభిలాషులు, పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నటరాజ్, జిల్లా కోఆర్డినేటర్ లు ప్రేమ్ కుమార్, పి. మోహన్, సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు వినోద్ కుమార్, ఇంచార్జి లు దావీదు, పసిక్ కృష్ణ, పటాన్చెరు అధ్యక్షులు శ్రీశైలం, జహీరాబాద్ అధ్యక్షులు అలెజందర్, మున్వర్ పటేల్, నర్సాపూర్ నాయకులు మనయ్య, నర్సింలు, జనార్దన్, శాంతయ్య, నారాయణఖేడ్ అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ బ్యాంకులో రాయపోల్ మండల రైతులకు అన్యాయం



నవ తెలంగాణ రాయపోల్

ఉమ్మడి మండల దౌల్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు రాయపోల్ రైతులకు రుణాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేస్తూ చిన్న చూపు చూస్తున్నారని, రాయపోల్ మండలం నుంచి పీఏసీఎస్ వైస్ చైర్మన్ పదవిలో ఉండి రైతులకు న్యాయం చేయలేకపోతున్నానని పాల రవీందర్ గౌడ్ అన్నారు. మిగతా బ్యాంకులో పోల్చుకుంటే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తక్కువ వడ్డీతో వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రుణాలు ఇవ్వడంలో దౌల్తాబాద్ మండలం రైతులకు ఒక విధంగా రాయపోలు మండల రైతులకు ఒక విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాయపోల్ మండల రైతులకు న్యాయం చేయకపోతే వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమన్నారు.

నేరడిగుంటలో 7న వేలం పాట

నవ తెలంగాణ జోగిపేట

2023-24 సంవత్సరానికిగాను అందోల్ మండల పరిధిలోని నేరేడుగుంట గ్రామ పంచాయతీలో టైబజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చందులత వీరుమల్లప్ప శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీ ఆవరణలో టై బజార్, మేకల, పశువుల సంతాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. వేలంపాటల్లో పాల్గొన్న దాల్చిన వారు 1000 రూపాయలు గ్రామపంచాయతీలో చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వేలంపాటలో విజయం సాధించిన వారు 50 శాతం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆసక్తి గలవారు ఇందులో పాల్గొనాలని ఆమె కోరారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

నవ తెలంగాణ నారాయణఖేడ్ రూరల్

మెట్టు ఉపాధ్యాయుల ఆరు రోజుల శిక్షణలో భాగంగా శనివారం బాలికల ఉన్నత పాఠశాల నారాయణ ఖేడ్ శిక్షణ కేంద్రాన్ని తెలంగాణ పాఠ్య పుస్తక రాష్ట్ర నిపుణులు, కోఆర్డినేటర్ శ్రీ సువర్ణ వినాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధనకు తొలిమెట్టు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈసారి ప్రవేశ పెట్టిన వర్క్ షీట్‌లను విస్తృతంగా వాడాలన్నారు. ఈ శిక్షణను ఉపయోగించుకొని విద్యార్థుల సర్వతో ముఖాభి వృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యూనిసెఫ్ స్టేట్ లీడ్ బక్షి విజయ్ రావ్ గార్లు,స్టేట్ రిసోర్స్ పెర్సన్స్ రవిప్రకాష్, వినయ్ కుమార్, రాజ్ కుమార్,మండల విద్యాధికారి విశ్వనాథ్, మండల నోడల్ ఆఫీసర్ పుండ్లిక్, రిసోర్స్ పర్సన్ లు మడుపతి నరేష్, దత్తురామ్, మచ్చుందర్, జగదీశ్ పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం బండపల్లి లోని అంగన్వాడీ ఐదో సెంటర్ లో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మలపల్లి లీల, ఏఎన్ఎం,ఆశావర్కర్, అంగన్వాడీ టీచర్ రమ్య, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. చలో అసెంబ్లీ కార్యక్రమంలో 3 వేల మందిని అరెస్ట్ చేసినందుకు నిరసనగా శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బేక్కంటి సంపత్, సెకండ్ ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ మనూరు మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ నారాయణఖేడ్

మనూర్ మండల కేవీపీఎస్ ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కేవీపీఎస్ మండల అధ్యక్షులుగా యం.,సంగయ్యచ, మండల ప్రధాన కార్యదర్శిగా అతిమేల అరుణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపైన నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

శ్రీవైకుంఠపురంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంట పురంలో శనివారం టీఎస్‌హెచ్‌డిసి చైర్మన్ చింతా ప్రభాకర్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్‌తో మాట్లాడి రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సి.డి.సి చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి , జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, రాంరెడ్డి, చర్యల ప్రభాకర్, నర్సింలు, శ్రావణ్ రెడ్డి,ఎర్రోళ్ల చిన్న,విఠల్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

నవ తెలంగాణ జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల కస్తూర్బా బాలికల పాఠశాల కళాశాల విద్యార్థులకు జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కుమలా తారక బృందం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉంటూ ఎప్పటికప్పుడు ఆరోగ్య సూత్రాలను పాటించాలని ఆమె విద్యార్థులకు సూచించారు.వర్షాకాలం సీజన్ ఉన్నందున రకరకాల క్రిములు కీటకాల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం సహజంగా ఉంటుందన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆరోగ్యాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం చేతులు కడుక్కోవడం, ఇతరత్రా ఆరోగ్య సూత్రాలపై కేజీబీవీ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందాలకు ఓ చక్కని అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక్, హెల్త్ ఎడ్యుకేటర్ సంగమేష్ కస్తూర్బా పాఠశాల, కళాశాల బృందం పాల్గొన్నారు.

ఎంపీకి కృతజ్ఞతలు



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ రైల్వే స్టేషన్ అభివృద్ధికి అమృత్ భారత్ పథకంలో భాగంగా రూ.24 కోట్లు మంజూరు కావడంపై జహీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాదులోని ఎంపీ కార్యాలయంలో కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ నాయకులు నామా రవికిరణ్, మొగుడంపల్లి జడ్పిటిసి సభ్యులు విజయమోహన్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, మన్నాపూర్ గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, యువ నాయకులు సాయి ప్రణీత్ రెడ్డి, జహీరాబాద్ మండల యువత అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



నవతెలంగాణ జోగిపేట

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని జోగిపేట అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి అన్నారు. శనివారం జోగిపేటలోని 5,16, అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తక్షణమే తల్లిపాలు తాగించాలన్నారు. దీంతో పుట్టిన బిడ్డ రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని, ఇందులో విటమిన్ ఏ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



నవ తెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం గంజి మైదాన్ సోమవారం మార్కెట్ లో సీసీరోడ్డు ప్లాట్ ఫామ్ నిర్మాణం పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంగుల విజయలక్ష్మి మాట్లాడుతూ కూరగాయల వ్యాపారులు బురదలో కూరగాయలు అమ్ముతూ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీసీరోడ్డు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుజాత, డి.ఈ. ఇంతియాజ్,వీధి వ్యాపారుల సంగం గౌరవ అధ్యక్షుడు బంగారు కృష్ణ, అధ్యక్షుడు దుర్గయ్య, ఘోస్, నర్సిములు గౌడ్, పాషా, యూసుఫ్, అనిత, భాగ్యమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన నరోత్తం



నవతెలంగాణ జహీరాబాద్

నాగన్న కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై.నరోత్తం అన్నారు. శనివారం ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన మర్పల్లి నాగన్న(30) గురువారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితుడి భార్య లక్ష్మిని ధైర్యంగా ఉండమని, తమ పార్టీ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. రూ.10వేల సహాయాన్ని అందించారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుభాష్ రావు,మాజీ సర్పంచ్ శంకర్, జి.నర్సింలు,శ్రీకాంత్, కేశన్న, సంగమేశ్వర్, జనార్దన్, యాదగిరి, పాండు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించాలి

నవ తెలంగాణ - దౌల్తాబాద్

గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల కోరికలు గొంతెమ్మ కోరికలు కావని గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దుతున్న వీరికి 11వ పీఆర్సీ ప్రకారం వేతనాలు అమలు చేయాలని కోరుతున్నారని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శివలింగం అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో శనివారం నాటికి పారిశుద్ధ్య కార్మికుల 31వ రోజు సమ్మెకు చేరిందన్నారు. గ్రామ పంచాయతీ మండల అధ్యక్షుడు బోటుక రాములు, పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మి, భాగ్య నాగరాజు, ఎల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.